విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

బుధవారం 21 ఆగస్టు 2024 8 పేజీలు

విద్యుత్ మీటర్ రీడర్లుకు ఎస్క్రో అకౌంట్ ద్వారా

జీతాలు చెల్లించాలి

- ఏపీ ఎస్పీడీసీఎల్ కార్యాలయం వద్ద ధర్నా

మీటర్ రీడర్స్ సమస్యలను పట్టించుకోని విద్యుత్ యాజమాన్యంపై నిరసనగా ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్స్ రాష్ట్ర కమిటి ఏఐటీయూసీ మేరకు మంగళవారం ఏపీ ఎస్పీడీసీఎల్ కార్యాలయం వద్ద ధర్నాకు విద్యుత్ సంస్థలోని మీటర్ రీడర్లందరూ పాల్గొన్నారు.

- వివరాలు మెయిన్‌లో

రాజ దండం స్థానంలో రాజ్యాంగాన్ని ప్రతిష్టించే వరకు

ఉద్యమిస్తాం

- సెమినర్లో వక్తలు ఉద్ఘటన

తిరుపతి ఏఐడిఆర్ ఎమ్ జాతీయ సమితి సమావేశాల సందర్భంగా భారత పార్లమెంటులో రాజ దండం స్థానంలో రాజ్యాంగం ప్రతిష్టించాలి అనే అంశంపై జరిగిన సెమినార్ మాజీ ఎమ్మెల్సీ కత్తి నర్సింహారెడ్డి అధ్యక్షతన జరిగినది. ఈ సెమినార్‌కి ప్రధాన వక్తగా విచ్చేసిన శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం, పూర్వ ప్రిన్సిపాల్ కె.వి. మురళీధర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే భారత రాజ్యాంగం అత్యంత దృఢమైనదని అలాంటి రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయడానికి బిజెపి కుటిల ప్రయత్నం చేస్తున్నదని అందులో భాగమే భారత పార్లమెంటులో రాజ దండం ప్రతిష్టించడం జరిగిందన్నారు.

వివరాలు మెయిన్‌లో

రైతు ఉత్పత్తి దారుల సంస్థలు

బలోపేతానికి చర్యలు

ఎఫ్‌పిఓల బలోపేతంకు త్వరలో శిక్షణ : కలెక్టర్

వివరాలు 2లో

దోమల నివారణతోనే ఆరోగ్యం

పరిసరాలు, వ్యక్తిగత శుభ్రత అవసరం - వసతి గృహాల్లో విస్తృతంగా తనిఖీలు చేయండి

- అధికారులకు కలెక్టర్ ఆదేశం

- ప్రపంచ దోమల దినోత్సవం బ్యానర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: దోమల నివారణతోనే మానవాళి ఆరోగ్యంగా జీవించగలదని కలెక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా వైద్యాధికారులతో కలిసి ప్రపంచ దోమల దినోత్సవ బ్యానర్‌ను మంగళవారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దోమలతో మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, విష జ్వరాలు వ్యాప్తి చెందుతాయన్నారు. ప్రతి సంవత్సరం ఆగస్టు 20వ తేదీన ప్రపంచ దోమల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. 2024 ముఖ్య లక్ష్యం "మరింత సమానమైన ప్రపంచం కోసం మలేరియాకు వ్యతిరేకంగా పోరాటాన్ని వేగవంతం చేయడం" అని, మలేరియాను పరిష్కరించాల్సిన తక్షణ అవసరాన్ని నొక్కి చెబుతుందన్నారు.

2

హోంగార్డుల సంక్షేమానికి

పెద్దపీట

: ఎస్పీ సుబ్బరాయుడు

వివరాలు ... 8లో

ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు ప్రాధాన్యం

: జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు

విశాలాంధ్ర - తిరుపతి : ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో శాంతిభద్రతలు కాపాడడం ప్రధమ కర్తవ్యమని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు అన్నారు..మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో ఆంధ్రప్రదేశ్ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ తిరుపతి జిల్లా శాఖ ఆధ్వ ర్యంలో రెండు రోజుల పాటు జరిగిన ప్రపంచ ఫోటోగ్రఫీ వేడుకలు ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి జిల్లా ఎస్పీ.సుబ్బా రాయుడు ముందుగా ఫోటో ఎగ్జిబిషన్‌ను ఆసక్తిగా తిలకించి.. పలువురు ఫోటో జర్నలిస్టులను అభినందించారు.. ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో నిత్యం ప్రముఖుల రాక పోకలు ఉంటా యని..వారందరిని ఫోటోలు తీయడం ఫోటో జర్నలిస్టులకు ఒత్తిడితో కూడుకున్న పని అన్నారు.

2లో

జగనన్న లే ఆవుట్లకు...

మౌలిక వసతులు కల్పిస్తాం

- ఇంటి నిర్మాణం పెండింగ్లో ఉన్నవారికి రుణసౌకర్యం
- ఉచితంగా ఇసుక మంజూరు చేస్తాం

: జిల్లా కలెక్టర్

8

పరిశ్రమలు 4-పీ నమూనాతో

ముందుకెళ్లాలి

: కలెక్టర్

దోమల నివారణతోనే ఆరోగ్యం

(మొదటి పేజీ తరువాయి) మలేరియా వ్యాధి వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. రాష్ట్రంలో మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా వ్యాధులు ప్రబలుతున్నాయని కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణ ప్రాంతాలలో మలేరియా ఎక్కువగా ప్రబలుతోందని ఇలాంటి వ్యాధులను నివారించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ప్రజలకు వాటి గురించి అవగాహన కలిగించాలని అధికారులకు సూచించిందని అన్నారు. ముఖ్యంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, ఇళ్లలోని టైర్లలో, ఫ్రిడ్జ్‌లో, కూలర్ వంటి వాటిలో నీటిని నిల్వ ఉంచకుండా చూడాలన్నారు. ఇంటి బయట కాలువల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా మునిసిపల్ సిబ్బంది చర్యలు తీసుకోవాల్సి ఉందని తెలిపారు. లేదంటే నిల్వ ఉన్న నీటిలో దోమల లార్వా వృద్ధి చెందుతుం దని అన్నారు. రానున్న వర్షాకాలం నేపథ్యంలో దోమల సంఖ్య పెరగకుండా నీటి నిల్వ ఉన్న ప్రాంతాలను గ్రహించి తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జ్వరం రెండు మూడు రోజుల కంటే ఎక్కువగా ఉంటే నిర్లక్ష్యం చేయకుండా, రక్త పరీక్షలను చేయించుకుని వైద్యులను సంప్రదించేలా ప్రజలకు అవగాహన కలిగించాలని తెలిపారు. చికిత్స కు సంబం ధించిన మందులు అన్నీ కూడా సిద్ధంగా ఉంచుకో వాలని వైద్యాధికారులకు, అధికారులకు సూచించారు. మలేరియాకు సంబంధించి నటువంటి మందులన్నీ కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కలుషిత నీరు, కలుషిత ఆహారం ద్వారా వాంతులు విరేచనాలతో అతిసార ప్రబలుతుందని ప్రజలు వేడి చేసిన నీటిని తాగాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా వంటగదిలలో పరిశుభ్రతను పాటించా లని దీనిపై వారిలో అవగాహనను పెంచాలని అధికారులకు సూచించారు. మలమూత్ర విసర్జనల అనంతరం చేతులను పరిశుభ్రపరచుకోవడం, ఆరుబయట మల మూత్ర విసర్జన చేయరాదని, వ్యక్తిగత పరిశుభ్రతను అలవర్చుకుంటే డయేరియా నుండి దూరంగా ఉండవచ్చని తెలిపారు. జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలను, గురుకుల పాఠశాలలను, ప్రైవేటు విద్యాస ంస్థలు, ప్రభుత్వ విద్యాసంస్థలను తనిఖీ చేయమని అధికారులకు సూచించారు. విద్యార్థులు ఎటువంటి అస్వస్థతకు గురి కాకుండ శుభ్రమైన ఆహారం, మంచినీరు సౌకర్యం కల్పించేలా తగు వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ శ్రీహరి, డిప్యూటీ డీఎంహెచ్ఓ సంధ్యా రాణి, వైద్యాధికారులు ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బలోపేతానికి చర్యలు

విశాలాంధ్ర -చిత్తూరు : జిల్లాలో రైతు ఉత్పత్తి దారుల సంస్థల బలోపేతం నకు చర్యలు చేపట్టాలని సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరంలో రైతు ఉత్పత్తి దారుల సంస్థలకు సంబంధించిన జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ చైర్మన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు మెరుగైన న్యాయమైన వస్తువులను ఉత్పత్తి చేయడానికి వారిని ప్రోత్సహించడానికి మెరుగైన సాంకేతికత, క్రెడిట్ మార్కెటింగ్ సౌకర్యం తదితర సౌకర్యాల నిమిత్తం సన్న, చిన్న కారు రైతులు ఎఫ్ పి ఓ లలో భాగస్వామ్యం కావడం ద్వారా సత్ఫలితాలు పొంద వచ్చున న్నారు. ఆర్థిక బలాన్ని మార్కెట్ అనుసంధానాన్ని పెంపొందించుకోవడానికి ఎస్ పి ఓ లు దోహదపడతాయన్నారు. ప్రస్తుతం జిల్లా లో నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్మెంట్ (నాబార్డ్) వివిధ సంస్థల ఆధ్వర్యంలో 17 ఎఫ్ పి ఓ లు పనిచేయడం లో భాగంగా కేవలం ఎరువుల పంపిణీ నే కాకుండా రైతులు పండించే ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించే అంశం పై త్వరలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ అనుబంధ శాఖల ద్వారా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వలు పథకాలకు సంబంధించిన అవగాహన ను ఎఫ్ పి ఓ లకు ఈ శిక్షణ కార్యక్రమాలలో అందించ నున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎఫ్ పి ఓ లు ఆర్థికంగా మరింత అభివృద్ధి సాధించేందుకు అవసరమైన బ్యాంకు సాయం నిమిత్తం చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. చిత్తూరు జిల్లాలో పాలు, కూరగాయలు, మామిడి తో పాటు ఉద్యానవన పంటల సాగు వాటికి మార్కెటింగ్ సౌకర్యం పై ఎఫ్ పి ఓ లు దృష్టి సారించడం ద్వారా రైతులకు మరింత లాభం చేకూరు తుందని, జిల్లాలో ప్రస్తుతం ఉన్న కోల్డ్ స్టోరేజీ లలో పండించిన పంట ఉత్పత్తులను స్టోర్ చేసేందుకు వినియోగించు కోవాలని తెలిపారు. ఎఫ్ పి ఓ ల పరిధి లో లైసెన్సులు మంజూరుకు సంబంధించి పెండింగ్ ఉంచరాదని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా లో గల 17 ఎఫ్ పి ఓ లు ప్రస్తుతం వారు చేస్తున్న కార్యకలాపాలు, నాబార్డ్ నుండి పొందిన ఆర్థిక సాయం తదితర అంశాల గురించి కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ,నాబార్డ్ ఏ జి ఎం సునీల్ కుమార్, వ్యవసాయ,పశుసంవర్ధక శాఖల అధికారులు మురళీ కృష్ణ,డాక్టర్ ప్రభాకర్,ఎఫ్ పి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి) అలాగే నగరంలో ఎలాటి అసాంఘిక కార్యకలాపాలు జరిగిన తమ దృష్టికి తీసుకు రావాలని జర్నలిస్టులనుకోరారు.. ఫోటో జర్నలిస్టులు వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో జర్నలి స్టులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా తన దృష్టికి తీసుకు రావాలన్నారు..తిరుపతి జిల్లా లో ఫ్రెండ్లీ పోలీసింగ్ కు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు..అనంతరం ఫోటో జర్నలిస్టులను సత్కరించి జ్ఞాపికలు అందజేశారు..ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే గిరిబాబు, జిల్లా అధ్యక్షుడు కె. రాధాకృష్ణ కార్యదర్శి ఆర్ లావణ్య కుమార్, కోశాధికారి శివయ్య, ఎలక్ట్రానిక్ మీడియా మాజీ జిల్లా అధ్యక్షుడు ఆర్ మురలీకృష్ణ ,ఫోటో జర్నలిస్టులు సిహెచ్ కే.వీ.పూర్ణ చంద్ర కుమార్ గోపాలకృష్ణ, భాస్కర్, ప్రసాద్ మోహన్ కృష్ణ ,శ్రీనివాస్,రాధాకృష్ణ,పీటర్ కుమార్ ,ప్రవీణ్,రెడ్డెప్ప,సాయికు మార్,తదితరులు పాల్గొన్నారు.

కలకత్తా ఘటనలో దోషులకు ఉరే సరి : జనసేన

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: కలకత్తా జూనియర్ డాక్టర్ ఉదంతంలో దోషులకు బహిరంగ ఉరే సరి అని జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజ కవర్గ ఇంచార్జి కోటా వినుత అన్నారు. కలకత్తా మెడికో విద్యార్థినిపై అత్యాచారం, హత్యను నిరసిస్తూ నిందితులను వెంటనే పట్టుకుని శిక్షించాలంటూ మంగళవారం సుమారు 300 మంది వీర మహిళల ఆధ్వర్యంలో 100 మీటర్ల నల్ల వస్త్రం తోటి పట్టణ నాలుగు మాడవీధుల్లో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. మరోసారి కలకత్తాలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్రం సత్వరమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలపై అఘాయిత్యాలు రోజురోజుకీ పెరిగిపో తున్న నేపథ్యంలో బహిరంగంగా శిక్షలు అమలు చేయకుంటే అదే తరహా ఘటనలు పునరావృతం అవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీర మహిళలుగాయత్రి,లక్ష్మి,రాజ్యలక్ష్మి,శారద, కవిత తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీ వైద్య కళాశాలలో పారా మెడికల్ కోర్సులకు కౌన్సెలింగ్

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: ఎస్వీ వైద్య కళాశాలలో పారా మెడికల్ కోర్సులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 30న కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపాల్ చంద్రశేఖరన్ ఒక ప్రకటనలో తెలిపారు. నెలలో పారామెడికల్ కోర్సులు కోసం దరఖాస్తులు ఆహ్వానించినట్లు చెప్పారు. దరఖాస్తుదారులకు ఈనెల 30వ తేదీ ఉదయం 9:30లకు ఎస్వీ వైద్య కళాశాల, సమావేశ మందిరంలో కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. సెలక్షన్ కమిషన్ ప్రచురించిన రూల్ ఆఫ్ రిజర్వేషన్, ఇతర నిబంధన ప్రకారం సీట్లు భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు .కౌన్సిలింగ్‌కు హాజరయ్యే దరఖాస్తుదా రులందరూ ఎంపిక కమిటీ ముందు వారి ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని సూచించారు. పదవ తరగతి మార్కుల జాబితా, ఇంటర్మీడియట్ మార్కుల జాబితా, ఇంటర్ బదిలీ సర్టిఫికెట్, ఆరవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు స్టడీ, కండక్ట్ సర్టిఫికేట్స్, విద్యార్థి ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజు రెండు కలర్ ఫోటోలు, వికలాంగ సర్టిఫికెట్ తీసుకుని రావాలని ఆయన సూచించారు. ట్యూషన్ ఫీజు రూపాయలు రూ.6,000 (సంవత్సరా నికి), అడ్మిషన్ ఫీజు రూ.500, రిఫండబుల్ కాషన్ డిపాజిట్ రూ.10 00, పారామెడికల్ బోర్డు అడ్మిషన్ ఫీజు రూ.200 మొత్తం రూ.7,700 చెల్లించాల్సి ఉంటుందన్నారు. సీటు కేటాయింపు సమయంలో ఫీజు చెల్లించాలన్నారు. ఫీజు చెల్లించలేకపోతే సీటు రద్దు అవుతుందన్నారు. పూర్తి వివరాల కోసం svmctpt.edu.in సంప్రదించాలన్నారు. మెడికల్ ల్యాబ్ టెక్నాలజీలో 30 సీట్లు, డిప్లమా ఇన్ అనస్థీషియా టెక్నీషియన్ విభాగంలో 30 సీట్లు అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు.

బడి బయట పిల్లలను బడిలో చేర్పించండి

- ఎంఈవో అంబటి బాలయ్య

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: సచివాలయాల్లో పని చేసే వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంటు, వార్డు ఎడ్యుకేషన్ సెక్రెటరీలు బడి బయట పిల్లలను ఓపెన్ స్కూల్ లో చేర్పించాలని శ్రీకాళహస్తి మండల విద్యాశాఖాధికారి-2 అంబటి బాలయ్య కోరారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తిరుపతి కలెక్టరు ఆదేశాల మేరకు గ్రామ లేదా పట్టణ ప్రాంతాల్లో పరిశ్రమల్లో పని చేసే 10-15ఏళ్ల మధ్య వయసు గల పిల్లలను గుర్తించి శ్రీకాళహస్తి మండల పరిధిలో గల ఓపెన్ స్కూల్ లో ఈ నెల 23వ తేదీలోగా చేర్పాలని ఆయన సూచించారు. శ్రీకాళహస్తిలో ప్రభుత్వం ఉన్నత పాఠశాల, పానగల్ (9490 464358), రాజా హై స్కూల్ (9849868934),వాణి విద్యా మం దిర్ (93 94844658) మూడు ఓపెన్ స్కూల్స్ ఉన్నాయన్నారు. 10వ తరగతి, ఇంటర్మీ డియట్ ప్రవేశాల కోసం ఈ నెంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి

- డాక్టర్ సముద్రాల బత్తెయ్యనాయుడు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: దివంగత భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ నేత డాక్టర్ సముద్రాల బత్తెయ్యనాయుడు అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ బత్తెయ్యనాయుడు మాట్లాడుతూ...రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో మతాలకు, భాషలకు అతీతంగా జాతీయ సమైక్యత, మత సామరస్యం పెంపొందించారన్నారు. అందువల్లనే నేడు తద్భావన దినంగా జరుపుకోవడం జరుగుతోందన్నారు. రాజీవ్ గాంధీ దేశాభివృద్ధికి సాంకేతిక విద్య చాలా అవసరమని విశ్వసించిన గొప్ప నాయకుడు అన్నారు. సాంకేతిక సంస్కరణ ప్రవేశపెట్టిన ఘనత కూడా రాజీవ్ గాంధీదే అన్నారు. మహిళలకు స్థానిక సంస్థల్లో 33శాతం రిజర్వేషన్ కల్పించారన్నారు. ప్రజాస్వామ్యంలో యువత పాలుపంచుకునే దిశగా ఓటు హక్కును 21ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించారన్నారు. పంచాయితీ రాజ్ సంస్థలను బలోపేతం చేసిన ఘనత రాజీవ్ గాంధీదేనని డాక్టర్. ఎస్. బత్తెయ్య నాయుడు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వెంకటముని, వీర రాఘవరెడ్డి, శివయ్య, గోపి, నాగూర్ అయ్యా, ఆర్ముగం, వెంకటేష్, మహేష్, భాస్కర్, వానమ్మ, బానమ్మ తదితరులు పాల్గొన్నారు.

బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరంలోని శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం ప్రత్యేక అభిషేకాలు నిర్వహిం చారు. ప్రత్యేక పుష్పాలతో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శ న భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కుబళ్ళు తీర్చుకు న్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీచేశారు. ఈ కార్యక్ర మంలో ఆలయ అధ్యక్షులు కే.ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కార్యదర్శి చంద్రశేఖర్, భక్తులు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీకి ఘన నివాళి

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: తిరుపతి నగరంలో రాజీవ్ గాంధీ జయంతి ఘనంగా నిర్వహిం చారు. ఆ పార్టీ నగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు శాంతి, నాయకుడు నాగరాజు ఆధ్వర్యంలో తిరుపతి నగరంలోని స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయం దగ్గర ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వానే మాట్లాడుతూ.. 18 ఏళ్లకే ఓటు హక్కు హక్కును కల్పించిన ఘనత, ఈ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికిన గొప్పనాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ప్రస్తుత ప్రపంచం వాడుతున్న సెల్ ఫోన్లు రాజీవ్ గాంధీ ముందు చూపు వల్లే భారతదేశానికి వచ్చాయని అన్నారు. ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త రాజీవ్ గాంధీ అడుగు జాడల్లో నడవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, త్రినాథ్ గౌడ్, కుమార్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

దోమలను నిర్మూలిద్దాం - ఆరోగ్యాన్ని కాపాడుదాం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : ప్రపంచ దోమల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలో ప్రాథమిక పాఠశాలలో వసతి గృహంలో దోమల నివారణ పై జాగ్రత్తలు పాటించాలని ప్రాథమిక వైద్య అధికారులు డాక్టర్ దివాకర్,డాక్టర్ మాధవి లు మంగళవారం ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా డాక్టర్లు మాటా డుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 20న ప్రపంచవ్యాప్తంగా దోమల నివారణ దినోత్సవం గా జరుపుకుంటారు. ప్రపంచవ్యా ప్తంగా ఇళ్ల లో తరచుగా కనిపించే కీటకాల ద్వారా వ్యాపించే ప్రాణాంతక వ్యా ధుల నుండి మన సమాజం ను మరియు మనల్ని మనం రక్షించు కోవడం ఎంత కీలకమో ఈ రోజు గుర్తుచేస్తుంది. మలేరియా, డెంగ్యూ జ్వరం, జికా వైరస్, వెస్ట్ నైల్ వైరస్ వంటి వ్యాధులు దోమల ద్వారా వ్యాపిస్తాయి. ప్రతి సంవత్సరం, ఈ అనారోగ్యాలు ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది జీవితాలను ప్రభావితం చేస్తాయి, ప్రపంచ దోమల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఆగస్టు 20 న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు , మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, ఎల్లో ఫీవర్, వంటి వ్యాధులు దోమల ద్వారా వ్యాపి స్తాయి అన్నారు, దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై పోరాటంలో సామాజిక సేవ దాతల ఇతర వ్యక్తులు చేసిన కృషి మరిచిపోలే మన్నారు. ప్రతి సంవత్సరం ఆగస్టు 20 న ప్రపంచ దోమల దినోత్సవం గా జరుపుకుంటారు. ఆడ ఎనాఫిలిస్ దోమ వలన మానవులకి మలేరియా వ్యాధి వ్యాపిస్తుందనే విషయాన్ని కనుగొన్న సర్ రోనాల్డ్ రాస్ని 1897 ఆగస్టు 20న కనుగొన్న సందర్భంగా ఈ రోజును గుర్తుచేసుకుంటారు. ఎస్సీ బాలుర వసతి గృహంలో మరుగుదొడ్లు, వంటగది పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమల నివారణ చర్యలు జాగ్రత్తలు పాటిం చాలని తెలిపారు, కంచన పుత్తూరు పాఠశాలలో రెండవ విద్యాశాఖ అధికారి ఆవల ముని సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిం చారు, కొత్తపాలెం గ్రామంలో సిహెచ్ఓ డివెన్ వెంకటేశులు కార్యక్ర మం ర్యాలీ నిర్వహించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు,ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ, ప్రాథమిక వైద్య సిబ్బంది హాస్టల్ వార్డెన్ సాల్మన్ రాజు పాల్గొన్నారు.

ఏర్పేడు సిఐపై ఎస్పీ సీరియస్

నెంబర్ గేమ్ ఆడుతున్న ఆకతాయిలపై చర్యలు తీసుకోకపోవడంపై ఆగ్రహం..

విశాలాంధ్ర- ఏర్పేడు: 2024 సార్వత్రిక ఎన్నికల విధుల్లో భాగంగా ఏర్పేడు సిఐగా వచ్చిన శ్రీరామ శ్రీనివాసులు పై తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు సీరియస్ అయ్యారని సమాచారం. మండలంలో జరుగుతున్న మద్యం జూదం రాయుళ్లపై, అసాంఘిక కార్యకలాపా లకు కారణమవుతున్న వారిపై చర్యలు చేపట్టకపోవడం పై ఎస్పీ సీరీస్ అయినట్లు విశ్వసనీయ సమాచారం. అందుకు గల కారణాలు ఏర్పేడు మండలం పాపానాయుడుపేటలో ప్రతి సంవత్సరం ద్రౌపతి సమేత ధర్మరాజుల స్వామి ఉత్సవాలను ఆగస్టు మాసంలో నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలకు పాపానాయుడుపేట పరిసర గ్రామాల నుండి భారీ స్థాయిలో అనేకమంది భక్తులు, మద్యం, జూదం, అసాంఘిక కార్యకలాపాలు జరిపే కొంతమంది ఆకతాయిలు జూదం రాయుళ్లు వస్తూపోతూ ఉంటారు. దానికి పోలీసులు మంచి బందోబస్తు ఏర్పాటు చేసి ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు,అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాల్సిన బాధ్యత పోలీసులపై ఉంది. ద్రౌపతి సమేత ధర్మరాజుల తిరునాల్లో భాగంగా ప్రతి సంవత్సరం కొంతమంది నంబర్ గేమ్ అనే ఒక ఆటను రహస్యం గా లక్షల రూపాయల బెట్టింగ్ పెట్టి ఆడతారు. ఈ ఆట ఒక డబ్బాలో చింత గింజలు పోసి ఆడుతారు.దానిపై పోలీసులు ప్రత్యేకంగా నిఘా ఉంచి నంబర్ గేమ్ ఆడే వాళ్లపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటూ ఉంటారు. అయితే గత పది రోజులుగా పాపానాయుడు పేటలో జరుగుతున్న ధర్మరాజుల స్వామి ఉత్సవాలలో నంబర్ గేమ్ అనే ఆటను కొంతమంది ఆకతాయిలు లక్షల రూపాయలు బెట్టింగ్ పెట్టి ఆడుతూ ఉన్నారు. ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించి నంబర్ గేమ్ ఆడే వారిపై చర్యలు తీసుకోవాలని తిరుపతి ఎస్పి సుబ్బరాయుడు గత వారం రోజుల క్రితమే ఏర్పేడు సిఐ శ్రీరామ శ్రీనివాసులను ఆదేశించారు. ఈ క్రమంలో ఏర్పేడు సిఐ తూతూ మంత్రంగా పాపా నాయుడుపేటలో పర్యటించి నంబర్ గేమ్ ఆడే వారితో కుమ్మక్కై పాపానాయుడుపేటలో ఎలాంటి నంబర్ గేములు ఆడడం లేదని, ఏలాంటి సంఘటన జరగడం లేదని ఎస్పీ కార్యాలయానికి తప్పుడు సమాచారం ఇచ్చారు. ఏర్పేడు సీఐ ఎస్పీ కార్యాలయానికి తప్పుడు సమాచారం ఇచ్చిన మరుసటి రోజే పాపానాయుడు పేట నుండి కొంతమంది ఎస్పీ కార్యాలయానికి జూదం ఆగలేదని పోలీసులుఎలాంటి చర్యలు తీసుకోలేదని సమాచారం ఇచ్చారు. దీంతో రేణిగుంట డి.ఎస్.పి వెంకటాద్రి కి నంబర్ గేమ్ ఆడే వారిపై దృష్టి పెట్టి చర్యలు తీసుకోమని ఎస్పి. కార్యాలయం నుంచి ఆదేశాలు వచ్చాయి. దీంతో రేణిగుంట డి.ఎస్.పి వెంకటాద్రి ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, నంబర్ గేమ్ ఆడే వారిపై దాడి చేసి ఆరు మందిని అదుపులోకి తీసుకోవడంతో పాటు వారి వద్ద ఉన్న 13850 లను స్వాధీనం చేసుకున్నారు.ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఏర్పేడు సీఐ శ్రీరామ శ్రీనివాసులు పై క్రమశిక్షణ చర్యల కింద విఆర్ లో పెడతారా లేక సస్పెండ్ చేస్తారా వేచి చూడాల్సిందే. ఏర్పేడు సిఐ గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు శ్రీరామ శ్రీనివాసులు అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. బాధతో బాధితుడు పోలీస్ స్టేషన్ కి వెళ్ళినప్పుడు వారి పట్ల అగౌరవంగా మాట్లాడుతున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు. పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన సిటిజన్ చార్ట్ కు విరుద్ధంగా వ్యవహరించేవాడని పలువురు నాయకులు ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి.

రేణిగుంట డిఎస్పిని కలిసిన పలువురు ప్రముఖులు

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : క్రొత్తగా నియమితులైన స్థానిక రేణిగుంట డిఎస్పి ఎం.వెంకటాద్రిని పలువురు ప్రముఖులు ఆయనకి పుష్పగుచ్చాన్ని బహుకరించి అభినందిం చారు. కడప జిల్లా నుంచి కె రాజరత్నం ఐజిగ్, అనంతపూర్ జిల్లా నుండి ప్రముఖ కాంట్రాక్టర్ కే .శంకరయ్య, బెంగళూరు నుండి ప్రముఖ బిల్డర్ ఎస్ రవీంద్రారెడ్డి, తిరుపతి జిల్లా నర్సింగ్ కాలేజీల అధ్యక్షులు వై ప్రవీణ్ తదితరులు ఆయన గతంలో పని చేసిన ప్రదేశాలలో చేసిన సేవలను కొనియాడారు. ఆంధ్రులకు డిఎస్పి వెంకటాద్రి గారు స్పందిస్తూ నిజంగా గతంలో పనిచేసిన ప్రదేశాలలోని ప్రముఖులు గుర్తుపెట్టుకుని తిరిగి ఇక్కడికి వచ్చే అవతలించడం ఆయన భాగ్యం ఉన్నారు అలాగే ప్రస్తుతం నియమించిన ప్రదేశంలో శాంతి భద్రతలు కాపాడుతానని మరింత బాధ్యతతో పని చేస్తానని అన్నారు.

27న మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 27వ తేదీ మంగళవారం ఉదయం 10.30 గంటలకు మండల పరిషత్ సమావేశపు మందిరంలో జరుగుతుం దని ఎంపీడీవో సురేష్ బాబు తెలిపారు. ఈ మేరకు ఆయన మంగ ళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సర్వసభ్య సమావేశానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-తొట్టంబేడు: ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని స్టెప్స్ స్వచ్ఛంధ సంస్థ మేనేజరు భాస్కర్ చెప్పారు. తొట్టంబేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం హెచ్ ఐవి, ఎయిడ్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ... హెచ్ఐవి/ఎయిడ్స్ ఎలా వస్తుందో... ఆ వ్యాధులు రాకుండా రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు సంభందం శెట్టి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, దేవేంద్ర, ఏఎన్ఎం వరలక్ష్మి, ఆశా వర్కర్ భారతి తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎస్ఆర్టీసీలో ఉత్తమ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్‌గా అంబేద్కర్ స్టార్ క్రిష్ణ

విశాలాంధ్ర - ఏర్పేడు : తిరువన్నామలైకీ ప్రత్యేక బస్సులు నడపడంలో కృషి చేసినందుకు గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బహుజన ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు మంగళం డిపోలో టాఫిక్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నఅంబేద్కర్ స్టార్ కృష్ణకి మంగళ వారం తిరుపతి ఏపీఎస్ఆర్టీసీ తిరుపతి జిల్లా ప్రజా రవాణా అధికారి తిమ్మారెడ్డి చెంగల్రెడ్డిచంగల్ రెడ్డి బెస్ట్ ట్రాఫిక్ ఇన్స్పె క్టర్ అవార్డును, ప్రశంసా పత్రాన్ని అందజేశారని అంబేద్కర్ స్టార్ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి జిల్లా ప్రజా. ప్రయా ణీకుల రద్దీ మేరకు బస్సులను నడపడం, తన సహచర ఉద్యోగులతో మంచి కో ఆర్డినేషన్ కల్గి, డిపో ఆదా యం పెంచడం కోసం చేసిన కృషి ప్రత్యేకించి తిరువణ్ణామలై కి ప్రత్యేక బస్సులు నడపడంలో విశేష కృషి చేసినందుకు గాను స్టార్ కృష్ణ కు ఉత్తమ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా అవార్డు ఇచ్చారని తెలిపారు. ఈ అవార్డు రావడానికి సహకరించిన డిపో మేనేజర్ జ్ఞాన భాస్కర్ గారికి, అవార్డు అందజేసిన ఆర్.ఎం.చంగల్‌రెడ్డికి స్టార్ కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

హెచ్ఐవి అవగాహన సదస్సు

విశాలాంధ్ర - యర్రావారిపాళ్యం: హెచ్ఐవి రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్ఐవి సోకిన వారికి ఎలాంటి సింటమ్స్ ఉంటాయి అన్న విషయంపై మెడికల్ ఆఫీసర్స్ కళ్యాణ్, లీనా కుమారి అవగాహన కల్పించారు. మండలంలోని వెలుగు కార్యాలయంలో మంగళవారం కోర్ సంస్థ ఎన్జీవో వాళ్ళ ఆధ్వర్యంలో "మీకు తెలుసా"కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో కోర్ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ సుమలత మాట్లాడుతూ హెచ్ఐవి పాజిటివ్ తో బాధపడు తున్న వారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం గంగయ్య, కోర్ సంస్థ ప్రతిని ధులు తులసి, విజయలక్ష్మి మండలంలోని సంఘమిత్రాలు అందరూ పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల్లో ఎటువంటి లోపాలు లేకుండా పనిచేయండి

- పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు చేపడతాం

- ఇద్దరు టి.ఏలు, నలుగురు ఎఫ్. ఏ లు సస్పెండ్ : డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్

విశాలాంధ్ర - గూడూరు : ఉపాధి హామీ పనుల్లో సిబ్బంది క్షేత్రస్థాయిలో ఎటువంటి లోపాలు లేకుండా సక్రమంగా పనిచేయాలని డ్వామా పి.డి. శ్రీనివాస ప్రసాద్ సూచించారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సామాజిక తనిఖీ లో భాగంగా ఆయన పలు శాఖలో జరిగిన పనుల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పి.డి. శ్రీనివాస్ ప్రసాద్ మాట్లాడుతూ సామాజిక తనిఖీ ద్వారా ఉపాధి హామీ పథకంలో గతంలో చోటు చేసుకున్న లోపాలను సమీక్షించడం జరిగిందన్నారు. చిన్నపాటి లోపాలు తమ దృష్టికి వచ్చాయని, ఆ లోపాలను సరిదిద్దుకునేలా సక్రమంగా పనిచేయాలని సిబ్బందిని ఆదేశించినట్లు ఆయన పేర్కొన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఇద్దరు టి. ఏ లు, నలుగురు ఎఫ్. ఏ లను సస్పెండ్ చేశారు. గూడూరు మండల పరిధిలోని 19 పంచాయతీల్లో సుమారు 7 కోట్ల రూపాయలు పనులు జరిగాయి అని , పనుల్లో కొంత అవకతవకలు జరిగాయి అని గుర్తించడం జరిగిం దన్నారు.6 లక్షల 75 వేల రూపాయలను రికవరీ చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో పథకం అమలులో ఎటువంటి అవినీతికి, అవకతవకలకు పాల్పడకుండా విధులు నిర్వహిం చాలని ఆదేశించారు. విధుల్లో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.వో వెంకటేశ్వర్లరావు, డి.ఎల్.పి.వో వెంకటరమణ , ఏ.పి.వో పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

దోమకారక వ్యాధులపై అవగాహన

విశాలాంధ్ర-తొట్టంబేడు: దోమలతో అనేక ప్రాణాంతక వ్యాధులు సంభవిస్తాయని... వాటి నియంత్రణలో ఉంచి అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి లిఖిత్ కుమార్ అన్నారు. మంగళవారం దోమల నివారణ దినోత్సవం పురస్కరించుకొని దిగువ సాంబయ్య పాళెం ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు .మురుగు లేకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమ తెరలు,దోమల నివారణ మందులు వాడాలన్నారు.ఈ కార్యక్రమం లో ఏఎన్ఎం ఇందిరమ్మ, ఆశా వర్కర్ దుర్గ, ఉపాధ్యాయులు బాలసుబ్రహ్మణ్యం, జ్యోతి పాల్గొన్నారు.

నిందితులను బహిరంగంగా ఉరి తీయాలి

విశాలాంధ్ర-గూడూరు: జూనియర్ డాక్టర్ హత్యాచార ఘటనలో నిందితులను బహిరంగంగా ఉరి తీయాలని పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు సునీల్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని గూడూరురైల్వే స్టేషన్ నుండి కూరగాయల మార్కెట్ వరకు పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో 200 మంది నర్సింగ్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. సునీల్ మాట్లాడుతూ దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. మహిళల భద్రతకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కఠిన చట్టాలను తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు డివిజన్ ఇంచార్జ్ చరణ్ , ప్రసాద్, పట్టణ నాయకులు వెంకటేశ్వర్లు, నాగూర్, హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

27 న కాణిపాకం బ్రహ్మోత్సవాలపై సమీక్ష

విశాలాంధ్ర -చిత్తూరు : కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాలపై ఈనెల27 వ తేదీన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో వాణి తెలిపారు. బ్రహ్మోత్సవాలు వచ్చే నెల 7వ తేదీ నుంచి ప్రారంభం కానున్నయని, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కూడా హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. వివిధ శాఖల అధికారులు అందరూ ఈ సమావేశానికి హాజరు కావాలని తెలిపారు.

ఏనుగుల దాడిలో నష్టపోయిన రైతులకు చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర - చిత్తూరు : రామకుప్పం మండల పరిధిలోని అటవీ సమీప ప్రాంతాలైన నారాయణపురం తాండా, ననియాల, 89 పెద్దూరు, ముద్దనపల్లి, తదితర గ్రామాల రైతులకు చెందిన పంట పొలాల పై ఏనుగుల దాడిలో తీవ్రంగా పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారంగా చెక్కులను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి మరియు అటవీ అధికారి రేంజర్ జయశంకర్ లు మంగళవారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది మంది రైతులకు సుమారు అరవై ఎనిమిది వేల రూపాయల చెక్కులను అందజేయడం జరిగిందని తెలిపారు అదేవిధంగా అటవీ సమీప ప్రాంతాలకు చెందిన రైతులు తమ పొలాల లో పండిస్తున్న పంటల పై రాత్రి వేళల్లో ఏనుగుల గుంపు దాడి చేసి తిన్నంత తిని తొక్కి నాశనం చేయడం బాధాకరమని రైతులు కష్ట పడి పండించిన పంట చేతికి వచ్చే సమయంలో ఈ విధంగా ఏనుగులు ధ్వంసం చేయడంతో ఎటూ పాలు పోని రైతులకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులకు ఆదుకునేందుకు నష్టపరిహారం అందించడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు అదేవిధంగా ఏను గులు పంటల పైకి రాకుండా కందకాలు తవ్వి విద్యుత్తు తీగలతో కంచెలు ఏర్పాటు చేసి గ్రామాల వైపు రాకుండా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు కార్యక్రమంలో తహసీ ల్దార్ బాబు, అటవీశాఖ అధికారి ధనంజయుడు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆంజనేయ రెడ్డి, మునస్వామి, సీతాపతి, రామకృష్ణప్ప , చలపతి, చిన్నికృష్ణ, మహమ్మద్ రఫీ, గంట్లప్ప గౌడు, విజయ్ కుమార్ రెడ్డి, మనోహర్, మరియు అటవీ శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌ను తనిఖీ చేసిన తహశీల్దారు

విశాలాంధ్ర-దొరవారిసత్రం: దొరవారిసత్రం మండల పరిధిలోని మావిళ్లపాడు గ్రామ సమీపంలో ఉన్న మోడల్‌స్కూల్‌ను మంగళ వారం తహశీల్దారు శైలకుమారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని మరుగు దోడ్లు, తాగునీటి కుళాయిలను, పాఠశాల ఆవరణలను పరిశీలించారు. అనం తరం తహశీల్దారు శైలకుమారి తరగతి గదులను తనిఖీ చేసి విద్యార్థులను స్కూల్ స్థితిగతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్‌కు పలు సూచనలు, సలహాలు అందజేశారు. వీరితోపాటు డిప్యూటి తహశీల్దారు గోపిరెడ్డి ఉన్నారు.

బ్రహ్మోత్సవాలలో దాతలకు గదుల కేటాయింపు రద్దు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల నేపథ్యంలో అక్టోబరు 4 నుండి 12వ తేదీ వరకు భక్తుల సౌకర్యార్థం టిటిడిలోని వివిధ ట్రస్టులకు, పథకాలకు విరాళాలు అందించిన దాతలకు కేటాయించే గదులను టిటిడి రద్దు చేసింది. అదేవిధంగా అక్టోబరు 4న ధ్వజారోహణం, అక్టోబర్ 12న చక్రస్నానం జరిగే రోజుల్లో మినహా మిగతా రోజులలో దాతలను దర్శనానికి అనుమతిస్తారు. కావున దాతలు ఈ విషయాన్ని గమనించి టిటిడికి సహకరించాలని కోరుతోంది.

ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజీలో 'ఇండక్షన్ కార్యక్రమం- శిక్షణ

విశాలాంధ్ర - తిరుపతి: శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ క్యాంపస్ ఇంజనీరింగ్ కాలేజి లో బి.టెక్ ప్రథమ సంవత్సరం అడ్మిషన్‌లు పొందిన నూతన విద్యార్థులకు ఐదు రోజుల 'ఓరియెంటేషన్ మరియు ఇండక్షన్ కార్యక్రమం' జరుగుచున్నది. దీనిలో భాగంగా ఈ రోజు 'కౌటిల్య ఇన్స్టిట్యూషన్' కంపెనీ డైరెక్టర్ శ్రీధర్ చే ఎంప్లోయబిలిటీ (ఉద్యోగ సామర్థ్య నైపుణ్యాలు) మరియు లైఫ్ స్కిల్స్ పై శిక్షణ ఈ రోజు నిర్వహించారు. ఈ ఐదు రోజులు అనేక మంది ప్రముఖ వ్యక్తులు మరియు నిపుణులచే అనేక అంశాల పై శిక్షణ నిర్వహిస్తున్నారు. దీనిలో ప్రిన్సిపాల్ ఆర్.వి.ఎస్.సత్య నారాయణ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎమ్.దామోదర్ రెడ్డి, ట్రైనింగ్ మరియు ప్లేసెమెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎమ్.శ్రీ మురళి, ఇండక్షన్ కార్యక్రమము కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎన్.ముని లక్ష్మి మరియు ఇంజనీరింగ్ కాలేజి మిగతా సిబ్బంది పాల్గొంటున్నారు. శ్రీధర్, డైరెక్టర్, కౌటిల్య కంపెనీ – ఉపన్యాసం: బి.టెక్ విద్యార్థులు ఈ నాలుగు సంవత్సరాల అకడమిక్ విద్య మీ కెరీర్ లో చాలా విలువైనది. మీరు ఈ చదువుతో పాటు, పరిశ్రమ నైపుణ్యాలు అలవర్చుకోవాలి. నేడు కృత్రిమ మేధ, చాట్ జి.పి.టి, డేటా సైన్స్ యుగం నడుస్తోంది. ఇలాంటి తరుణంలో మీరు దృష్టి పెట్టాల్సిన నైపుణ్యాలు – తార్కిక ఆలోచన (లాజిక్) తో కూడిన పరిజ్ఞానం. అంటే ప్రోగ్రామింగ్, కోడింగ్ లాంటి సాంకేతిక విజ్ఞానం తో పాటు, లైఫ్ స్కిల్స్ (జీవిత నైపుణ్యాలు) కూడా అవసరం. విద్యార్థులు 'సమస్య పరిష్కారం, బృంద నైపుణ్యాలు, నాయకత్వం, నైతిక విలువలు, భావవ్యక్తీకరణ' పై పట్టు బిగించాలి. ప్రిన్సిపాల్ 'ఆర్.వి.ఎస్.సత్య నారాయణ' ఉపన్యాసం : ఈ కాలేజీ యొక్క అనేక మంది పూర్వ విద్యార్థులు అనేక రంగాలలో ప్రముఖులు అయ్యారు. దీనికి కారణం, కేవలం ఇంజనీరింగ్ పూర్తి చెయ్యాలి అనే ఆశయం తో పాటు, సమాజంలో పేరు ప్రఖ్యాతలు సంపాదించాలి అనే బలీయమైన లక్ష్యం వుండడటం. కాబట్టి, మీరు కూడా మీ కెరీర్ కోసం మంచి ఆశయాలు పెట్టుకొని, మీ నాలుగు సంవత్సరాల ప్రయాణాన్ని మంచి ఆత్మ విశ్వాసం మరియు సానుకూల దృక్పథం తో ప్రారంభించండి. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎమ్.దామోదర్ రెడ్డి గారి ఉపన్యాసం : మీరు అనుకొంటే మీ బి.టెక్ పూర్తి అయ్యే లోపల కూడా ఎన్నో విజయాలు సాధించవచ్చు. మీరు సాధారణ చదువు కాకుండా, రీసెర్చ్ తో కూడిన చదువుకు ప్రాధాన్యం ఇవ్వండి. తద్వారా మీకు మీ సబ్జెక్ట్ పై విశ్లేషణ సామర్థ్యం అలవరపడుతుంది. ట్రైనింగ్ మరియు ప్లేసెమెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎమ్.శ్రీ మురళి ఉపన్యాసం : విద్యార్థులు ఎంప్లోయబిలిటీ (ఉద్యోగ అర్హత) నైపుణ్యాలపై పట్టు సాధించాలి. మారుతున్న టెక్నాలజీ లకు అనుగుణంగా విద్యార్థులు కూడా సిద్ధమవ్వాలి. వీటితో పాటు, విద్యార్థులు ఉద్యోగాలలో మంచి నాయకులుగా ఎదగాలంటే సమయ పాలన, క్రమ శిక్షణ, నిబద్ధత వంటి లక్షణాలను కూడా ఇప్పటి నుండే అలవర్చుకోవాలి.

దోమల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

విశాలాంధ్ర - చిత్తూరు : దోమల నివారణకు ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మండల పరిధిలోని విజలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి పూజిత మరియు ఆరోగ్య విద్యాధికారి వెంకటేష్ లు పేర్కొన్నారు మంగళవారం సింగసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు దోమ కాటు వల్ల కలిగే మలేరియా తదితర వ్యాధులు ప్రబల కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు అదేవిధంగా ప్రపంచ దోమల నివారణ దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులు ర్యాలీ నిర్వహించి దోమకాటు తో కలిగే నష్టాలను ప్రజలకు అవగాహన కల్పించారు అనంతరం ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించి మలేరియా డెంగ్యూ తదితర వ్యాధులు ప్రబల కుండా ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ బాలు మరియు ఏఎన్ఎం లు ఆశా కార్యకర్తలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

అన్నా క్యాంటీన్ల ద్వారా పేదవాడి కడుపు నిండగా

విశాలాంధ్ర-పలమనేరు : రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అన్నా క్యాంటీన్ల ద్వారా పేదవాడి కడుపు చల్లగా ఉందని పలమనేర్ మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి పేర్కొన్నారు. అందులో భాగంగా మంగళవారం పట్టణంలోని టవర్ క్లాక్ వద్ద నిత్యం నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ను , అక్కడ భోజన నాణ్యతను స్వయాన పరిశీలించి అక్కడ భోజనం చేస్తున్న వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ 2014 నుండి 2019 వరకు రాష్ట్రంలో అన్నా క్యాంటీన్లు నిర్వహణ జరిగిందని ఆ తర్వాత వచ్చిన వైయస్సార్ ప్రభుత్వం వాటిని పూర్తిగా నిలిపివేసిందని గుర్తు చేశారు. ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం అన్నా క్యాంటీన్ ల ద్వారా పేదవాడికి భోజనం అందిస్తామని చెప్పిన ప్రకారం ఎన్నికల ఫలితాలు వచ్చి ముఖ్యమంత్రి బాధ్యతను స్వీకరించిన వెంటనే అన్నా క్యాంటీన్ల ఫైలు పై తొలి సంతకం పెట్టారని తెలిపారు. పట్టణములో నిత్యం కూలి పనుల కోసం గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే వారు బయట హోటల్ నందు భోజనం చేయాలంటే 120 రూపాయలు ఖర్చవుతుందని, అనేకమంది స్తోమత లేని వారు మధ్యాహ్నం భోజనం చేయక పస్తులుంటున్నారని అటువంటి వారిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కష్టపడే ప్రతి పేదవాడు ఐదు రూపాయలకే మూడు పూట్ల తిండి తిని ఆరోగ్యవంతుడిగా ఉండాలని సంకల్పముతో తిరిగి అన్న క్యాంటీన్లను నడిపిస్తున్నారన్నారు. ప్రస్తుతం పలమనేరు పట్టణంలో అన్నా క్యాంటీన్ ద్వారా ఉదయం 300 మందికి, మధ్యాహ్నం 450 మందికి, సాయంత్రం 250 మందికి మొత్తం వెయ్యి మందికి భోజనం అందిస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఈ సంఖ్య మరింత పెరగడానికి అవకాశం ఉందని, అయినా అందరికీ కూడా భోజనం అందించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

దళిత యువకునికి ఎమ్మెల్యే నివాళి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం ఊరందూరు దళితవాడకు చెందిన సాయి చరణ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో మంగళవారం ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి నివాళులు అర్పించారు. అదేవిధంగా సాయి చరణ్ కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలియచేశారు. మృతుని కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

వెలగని వీధి దీపాలు ...
ఇబ్బందులు పడుతున్న ప్రజలు

విశాలాంధ్ర-పాకాల : పాకాల మండలం పల్లివేడు గ్రామ పంచాయతీ చంద్రయ్య గారిపల్లిలో ఒక సంవత్సరం రోజులు నుండి వీధి దీపాలు వెలగక రాత్రి వేళల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం కావడంతో రాత్రి వేళలలో గ్రామంలో విష సర్పాలు సంచరిస్తుండడంతో ప్రజలు ఇళ్లలోంచి బయట రావడానికి భయపడుతున్నారు. పంచాయతీ అధికారులకు వీధి దీపాలు ఏర్పాటు చేయమని ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పన్నులు వసూలు చేయడంలో శ్రద్ధ చూపిస్తున్న అధికారులు మౌలిక సదుపాయాలు కల్పించడంలో చూపకపోవడం విచారకరం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

పుత్తూరు స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర -పుత్తూరు టౌన్ : శ్రీ ద్రౌపతి దేవి బ్రహ్మోత్సవాల నందు విశిష్ట స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలను ఆలయ అధికారులతో పాటు పోలీస్ శాఖకు సంబంధించిన పుత్తూరు అర్బన్ ఎస్సై వెంకట మోహన్ కృష్ణ మరియు అధికారులు అభినందించారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థుల సేవలను గుర్తించి వారిని ప్రత్యేకంగా అభినందిస్తూ వారి సేవలను ప్రశంసనీయమన్నారు. విద్యార్థి దశనుండే ఓర్పు సహనాన్ని ధైర్యసాహసాన్ని సేవాభావాన్ని అలవర్చుకోవడం ఈ స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో శిక్షణ పొందడం స్కౌట్స్ అండ్ గైడ్స్ లోనే ఉంటుందని వీరికి ప్రశంసా పత్రాలను అందిస్తామని ఆలయ చైర్మన్ అన్నారు. ఈ కార్యక్రమాన్ని తిరుపతి జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ స్కౌట్స్ ఏ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్ గోపి,శివ, భూపతి, జయదేవ్, నరసింహులు, నాగేంద్ర గైడ్ కెప్టెన్ సుజాత ,సునీత నాగరత్నం,రెడ్డి రాణి, రాధిక ,మోహన అరుణ ,జయప్రద, రోవర్ లీడర్ మూర్తి, భాను, రేంజర్ లీడర్ భువనేశ్వరి ,మేఘన, సంగీత, శైలజ, హేమలత ,యువ గొల్లపల్లి రాజా పాల్యం రాచపాలెం ఎస్పిఐ పురం నారాయణ వనం గేట్ పుత్తూరు గర్ల్స్ హై స్కూల్ తదితర జెడ్పీ హైస్కూల్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గూడూరు : గూడూరు నియోజకవర్గం:- తిరుపతి పట్టణంలోని రుయా హాస్పిటల్ నందు అనారోగ్యంతో చికిత్స పొందుతున్న, నియోజకవర్గ రైతు ఉపాధ్యక్షుడు , వాకాడు మండలం యూనిట్ ఇంచార్జ్ రౌతు రమణయ్య నీ గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పరామర్శించారు. అనంతరం ఆరోగ్య పరిస్థితుల పై అరా తీశారు. మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. అనంతరం పద్మావతి చిల్డ్రన్ ఆసుపత్రిలో టీడీపీ కార్యకర్త ముని స్వామి కుమారుడు గుండె ఆపరేషన్ చేసుకొని చికిత్స పొందుతు న్నారు. వారిని ఎమ్మెల్యే పరామర్శించి ఆరోగ్య స్థితి గతులపై అరా తీశారు. ఈయన వెంట పార్లమెంట్ ఎస్సీసెల్ అధ్యక్షులు డాక్టర్ శ్రీపతి బాబు, జనార్దన్ పాల్గొన్నారు.

గిరిజన కూలీలపై దౌర్జన్యం

ముకుంద ఆధ్వర్యంలో ఎమ్మార్వో కు వినతి పత్రం

విశాలాంధ్ర - పెళ్లకూరు: మండలంలోని కానూరు రాజుపాలెం గిరిజన కాలనీ నందు దినసరి కూలీలుగా పనిచేస్తున్న తిరుమల శెట్టి మస్తానయ్య అతని అల్లుడు సుబ్బయ్య రెండు కుటుంబాల వారు పెళ్లకూరు మండలంలోని సరసనంబేడు రాజుపాలెం వరద ఇటుక బట్టల తయారీకి వెయ్యిరాయికి 800 రూపాయలు ఒప్పందంతో మళ్లీ రాజా అనే ఇటుక బట్టి ఓనర్ దగ్గర పని చేస్తున్నారు. వారి ఒప్పందం ప్రకారం రాజ సక్రమంగా వారికి డబ్బులు ఇవ్వకపోవడంతో జీవనోపాధి జరగక వర్షాల కారణంగా వారి స్వగ్రామానికి వెళ్లడం జరిగినది, ఈ క్రమంలో రాజా శుక్రవారం 11 గంటల సమయంలో తిరుమల శెట్టి మస్తానయ్య అతని అల్లుడు సుబ్బయ్యను వెంటనే డబ్బులు కట్టమని డిమాండ్ చేస్తూ మరికొంతమందితో రెండు బైకులు పై వెళ్లి విచక్షణారహితంగా కొట్టడం జరిగినది, అంతటితో ఆగని రాజా సాయంకాలం 7 గంటల సమయంలో తిరుమల చెట్టి కుమారుడు శ్రీనివాసులు ను నిర్బంధంగా కొట్టి బైకుపై తీసుకెళ్లి ఒక ఇంటిలో నిర్బంధించగా, కుటుంబ సభ్యులు ఇచ్చిన రిపోర్టుతో పోలీసులు రంగ ప్రవేశం చేసి అతన్ని వెతికి కట్టిపడేసిన వ్యక్తికి విముక్తి కలిగించారు, అంతటితో ఆగని రాజా ఉదయము మరల తిరుమల శెట్టి మస్తానయ్య ఇంటికి వెళ్లి మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తించి హింసకు పాల్పడడంతో దిక్కుతోచక మరల పోలీసును ఆశ్రయించగా ఎస్సై శ్రీకాంత్ వారిపై కేసు నమోదు చేసి నట్లు సమాచారం. ఈ విషయమై గిరిజన కుటుంబంతో కలిసి ముకుంద ,స్థానిక నాయకులు ఎమ్మార్వో కి వినతి పత్రం అందించి, గిరిజనులకు జరిగిన ఈ అన్యాయము మరొకరికి జరగకుండా విచారించి చర్యలు తీసుకుని బాధ్యులకు న్యాయం చేయాలని కోరారు.

శ్రీ విఖనసాచార్యుల సన్నిధికి శ్రీ మలయప్పస్వామి

విశాలాంధ్ర – తిరుమల కల్చరల్ :తిరుమల శ్రీవారి ఆలయం నుండి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు మంగళవారం ఉత్తర మాడ వీధిలో గల శ్రీ విఖనసాచార్యుల సన్నిధికి వేంచేపు చేశారు. శ్రీ విఖనస మహర్షి జయంతి శ్రావణ పౌర్ణమి నాడు జరిగింది. ఆ మరుసటి రోజు స్వామి, అమ్మవార్లు శ్రీ విఖనసాచార్యుల సన్నిధికి వేంచేపు చేయడం ఆనవాయితీగా వస్తోంది. శ్రీవారి ఆలయంలో వైఖానస ఆగమం ప్రకారం నిత్యకైంకర్యాలు, సేవలు, ఉత్సవాలు జరుగుతాయి. ఈ వైఖానస ఆగమశాస్త్రాన్ని శ్రీ విఖనస మహర్షి రచించారు. సాయంత్రం సహస్రదీపాలంకార సేవ అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు శ్రీ విఖనసాచార్యుల సన్నిధికి వేంచేపు చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఆస్థానం నిర్వహించి నివేదన చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు పాల్గొన్నారు.

గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం పటిష్టంగా అమలు చేయాలి:ఆర్డీవో

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం పటిష్టంగా అమలు చేయాలని... ఈ చర్యలకు పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని శ్రీకాళహస్తి ఆర్డీవో రవిశంకర్ రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం అమలుపై జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో స్త్రీ, పురుషులు ఇద్దరూ సమానమే అన్నారు. ఆడపిల్లల పట్ల వివక్షత ఉండకూడదన్నారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టాన్నికటినంగా అమలు చేయడం ద్వారా భ్రూణ హత్యలను నివారించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. జిల్లాలో ప్రతి నెలా అన్ని స్కానింగ్ కేంద్రాలను డాక్టర్లు తనిఖీలు నిర్వహించాలన్నారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడుతున్న స్కానింగ్ సెంటర్ల వారి రిజిస్ట్రేషన్ తొలగించడం జరుగుతుందన్నారు. స్కానింగ్ సెంటర్లో రిజిస్ట్రేషన్, రెన్యువల్ ఇతర మోడిఫికేషన్ దరఖాస్తులను ఆన్లైన్లో మాత్రమే స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ మార్పులన్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వారి అనుమతి తప్పనిసరిగా పొందాలన్నారు. ఈ చట్టం అతిక్రమించిన వారికి రూ.50వేలు జరిమానాతో బాటు 3ఏళ్ళ కఠినమైన శిక్ష ఉంటుందన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నాయని సమాచారం తెలిసినవారు 102,104 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి తెలియజేయవచ్చన్నారు. ప్రజలలో గర్భస్థ పిండలింగ నిర్ధారణ చట్టం పై అవగాహన పెంచేలా కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ వో డాక్టర్ మృధుల, డీఎస్పీ డెమో బాబు నెహ్రూ రెడ్డి, స్థానిక వైద్యులు డాక్టర్ బాలు, డాక్టర్ ప్రవంతి ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మూడు రకాల దోమల వల్లే ప్రాణాంతకర వ్యాధులు

ప్రపంచ దోమల దినోత్సవంలో పీహెచ్సీ వైద్యులు

విశాలాంధ్ర- సత్యవేడు:ప్రధానంగా మూడు రకాల దోమల వల్లే ప్రాణాంతకర వ్యాధులు సంభవిస్తుందని సత్యవేడు మండలం దాసుకుప్పం పీహెచ్సీ వైద్యులు డాక్టర్ మురళీకృష్ణ పేర్కొన్నారు. ప్రపంచ దోమల దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం దోమల నివారణపై వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రపంచంలో మూడు వేల వరకు వివిధ రకాల దోమలు ఉన్నట్టు గుర్తించారన్నారు. అయితే ఇందులో ప్రధానంగా ఉన్న మూడు రకాలలో ఆడ అనాఫిలస్ దోమ మలేరియాను,డెంగ్యూ,చికెన్ గున్యా,ఫాక్స్ వంటి వ్యాధులు ఈడేస్ దోమలు,ఎలిఫెంట్ఆసిస్ వ్యాధి కూలెక్స్ దోమ వల్ల వస్తుందని వివరించారు. ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉంచడం,పారిశుధ్య లోపం ఏర్పడితే దోమలకు ఆవాస నిలయాలుగా మారుతుంది అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల,బాలుర గురుకుల పాఠశాలలో దోమల నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యులు విద్యాసాగర్ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో బాలికల గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ప్రసూన, దాసుకుప్పం ఎంపి హెచ్ఈఓ సుబ్రహ్మణ్యం, ఎంఎల్హెచ్ఎస్ నాగజ్యోతి, ల్యాబ్ టెక్నీషియన్ మురళి,ఎంఎల్ హెచ్పి సుప్రియ,ఫార్మసిస్ట్ భార్గవి, స్టాఫ్ నర్సులు పార్వతి,వనజ,హెల్త్ అసిస్టెంట్ షణ్ముఖం, సచివాలయ ఏఎన్ఎం సహాయమేరి,రోస్లిన్,ఆశ వర్కర్లు సరస్వతి పాల్గొన్నారు.

యువతను మత్తు నుండి కాపాడండి

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: స్థానిక వరదయ్యపాలెం పోలీస్ స్టేషన్ లోని విద్యార్థి యువజన నాయకులు సి. మురళి.టి.నాగార్జున.స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. వారు మాట్లాడుతూ స్థానిక మండల పట్టణ గ్రామీణ ప్రాంతాలలో గంజాయి విచ్చలవిడిగా అమ్మకాలు జరుగుతున్నాయని స్థానిక శ్రీ సిటీ పరిధిలో ఉన్నటువంటి ఇతర రాష్ట్రాల నుండి వస్తున్నటువంటి వారి ద్వారా బయటి రాష్ట్రాలు ద్వారా గంజాయి సత్య వేడు కొన్ని మండలాల్లో విచ్చలవిడిగా అమ్మకాలు జరుగుతున్నాయని దీనికి యువత బానిసగా వ్యసనాలకు అలవాటు పడుతున్నారని దీనిపై పోలీస్ వ్యవస్థ సమగ్ర నివారణ దిశగా వ్యవహరించాలని మత్తు పదార్థాల నుండి యువతి యువకులను రక్షించాలని వారు సర్కిల్ ఇన్స్పెక్టర్ కి వినతి పత్రం ద్వారా విన్నవించారు.

మాతమ్మకు పులివర్తి సుధా రెడ్డి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-యర్రావారిపాళ్యం: మండలంలోని నెరబైలు పంచాయతీ చింతకాయల హరిజనవాడకు చెందిన సావిత్రమ్మ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా పులివర్తి నాని గెలవాలని గ్రామ దేవత మాతమ్మకు మొక్కుకున్నారు. గత సంవత్సరం అక్రమంగా అరెస్టు చేయడంతో దిగ్భ్రాంతికిలోనై గ్రామ దేవత మాతమ్మకు, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్న ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా మరియు చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా పులివర్తి నాని గెలవాలని గ్రామ దేవతకు మొక్కుకోవడం జరిగింది. మొక్కులు ఫలించి అఖండ మెజారిటీతో గెలవడంతో మంగళవారం గ్రామ దేవత మాతమ్మకు మొక్కులు తీర్చుకోవడం జరిగింది. గ్రామస్తుల ఆహ్వాన మేరకు ఈ కార్యక్రమానికి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి హాజరయ్యారు. గ్రామ ప్రజలతో కలసి పాల్గొని మాతమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యకర్తల అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానికులు , ఇతరులు పాల్గొన్నారు.

తడ పోస్టల్ సిబ్బంది నిర్లక్ష్యపు నిర్వాకం

డెలివరీ కావలసిన పోస్టల్ కవర్లు దేవాలయం లో దర్శనం

విశాలాంధ్ర-తడ : డిజిటల్ ప్రపంచంలో కోట్లాది రూపాయలు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు వెచ్చించి పోస్టల్ డిపార్ట్మెంట్ కొనసాగిస్తుంది. క్షేత్రస్థాయిలో నాణ్యతతో కూడిన పనితీరు కనపచ్చవలసిన కొంతమంది సిబ్బంది నిర్లక్ష్య ధోరణితో పోస్టల్ డిపార్ట్మెంట్‌కు చెడ్డ పేరు తీసుకొస్తున్నారు. తడ పోస్ట్ ఆఫీస్ లో పనిచేస్తున్న సిబ్బంది నిర్లక్ష్యపు నిర్వాకం వల్ల డెలివరీ కావలసిన పోస్టల్ కవర్లు దేవాలయాల వద్ద కుప్పలుగా పడి ఉండడం తో రావలసి పోస్టల్ కవర్లు చేరక పోవడంతో బాధిత వ్యక్తులు ఆందోళన చెందవలసిన పరిస్థితి నెలకొంది. తడ గ్రామ పంచాయతీ పరిధిలోని తడ కొత్త కుప్పం గ్రామం లో గత కొన్ని రోజులుగా పోస్టల్ కవర్లు సంబంధిత వ్యక్తికి చేరడం లేదని ఈ తంతు చాలా రోజులుగా జరుగుతున్నట్లు గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. తమ గ్రామానికి చెందిన కవర్లు వచ్చినప్పుడు గ్రామస్తులు ఎవరైనా తడ లో కనబడితే వారి చేతికిచ్చి పోస్టల్ సిబ్బంది పని అయిపోయిందనీ మిన్నకుండడంతో పోస్టల్ కవర్లు రావలసిన వాళ్లు కవర్ల కోసం ఎదురుచూసే పరిస్థితి ఏర్పడింది . తీరా దేవాలయం వద్ద నెల రోజులు ముందు రావలసిన కవర్లు కూడా దర్శనం ఇవ్వడంతో బాధిత వ్యక్తులు తమకు జరిగిన నష్టాన్ని ఎవరు తీరుస్తారని ఆందోళన చెందుతున్నారు ఇప్పటికైనా పోస్టల్ అధికారులు పోస్టల్ కవర్లు చేరవలసిన సంబంధిత వ్యక్తికి చేరే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

వైభవంగా ద్రౌపది కళ్యాణం

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : మండలంలోని సి రామాపురం మహా భారత ఉత్సవాలలో మంగళవారం మధ్యాహ్నంమిట్టరీరు గృహస్తులురాత్రి సి రామాపురం గ్రామానికి చెందిన మాజీ మండల వైస్ యంపిపి కొట్ట నరసింహ రెడ్డి,తేజోవతి కుటుంబ సభ్యులు శ్రీ ద్రౌపతి మాత కళ్యాణోత్సవానికి ఉభయ దాతలుగా వ్యవహరించారు. అర్చకులు మార్కండేయ్య పంబల మేళాలతో చుట్టుగుంటలో శుద్ధ జలాన్ని సేకరించి పాండవ సమేత శ్రీ కృష్ణ ద్రౌపతి దేవిలకు నిత్య పూజలు చేసి ధూపదీప నైవేద్యం సమర్పించారు. భాగవతారిణి అనసూయ ద్రౌపతి స్వయంవరం అర్జునుడు మత్స్య యంత్రాన్ని పడగొట్టి, ద్రౌపదిని సొంతం చేసుకోవటం వంటి ఘట్టాలను వీనుల విందుగా ఆలాపించారు. వేద పండితులు ఉభయ దాతలతో శాస్త్రోక్తంగా మధ్యాహ్నం రాత్రి అమ్మవారి కళ్యాణోత్సవాలను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. భక్తులకు పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ చేశారు రాత్రి శ్రీ వెంకటేశ్వర కళానాట్యమండలి వారు ద్రౌపతి స్వయంవర మత్స్య యంత్ర ఛేదన సన్నివేశాలను పౌరాణిక నాటక రూపంలో ప్రదర్శించారు. గ్రామ పెద్దలు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చక్కటి చర్యలు చేపట్టారు.

ఆగస్టు 27న గోకులాష్టమి ఆస్థానం, 28న ఉట్లోత్సవం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారిని సాక్షాత్తు ద్వాపరయుగపురుషుడైన శ్రీకృష్ణునిగా స్మరించుకుని ఆగస్టు 27వ తేదీన శ్రీకృష్ణజన్మాష్టమి సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయంలో గోకులాష్టమి ఆస్థానం నిర్వహించనున్నారు. శ్రీవారి ఆలయంలోని బంగారు వాకిలి ముఖ మండపంలో రాత్రి 8 నుండి 10 గంటల వరకు గోకులాష్టమి ఆస్థానం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా బంగారు సర్వభూపాల వాహనంపై శ్రీకృష్ణస్వామివారిని వేంచేపు చేసి నివేదనలు సమర్పిస్తారు. శ్రీ ఉగ్రశ్రీనివాసమూర్తికి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు, శ్రీకృష్ణస్వామివారికి ఏకాంత తిరుమంజనం నిర్వహిస్తారు. అనంతరం ద్వాదశారాధనం చేపడతారు.ఆగస్టు 28న తిరుమలలో ఉట్లోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తారు. సాయంత్రం 4 గంటలకు ఈ ఉత్సవాన్ని తిలకించడానికి శ్రీ మలయప్ప స్వామివారు బంగారు తిరుచ్చిపై, శ్రీకృష్ణస్వామివారు మరో తిరుచ్చిపై తిరుమాడ వీధులలో విహరిస్తారు. యువకులు ఎంతో ఉత్సాహంతో ఉట్లను కొడుతూ స్వామివార్లకు ఆనందాన్ని చేకూర్చుతారు.ఈ ఉత్సవాన్ని పురస్కరించుకొని ఆగస్టు 28న శ్రీవారి ఆలయంలో నిర్వహించే ఆర్జితసేవలైన ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దు చేసింది.

ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర -చిత్తూరు : చిత్తూరు నగరంలో భారత దేశ దివంగత మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెస్సార్ సర్కిల్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం తపోవనం వయో వృద్ధుల ఆశ్రమమునందు పండ్ల పంపిణి కార్యక్రమము చేసారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవర్ధన రెడ్డి బండ్ల సుబ్బారాయులు రావూరి పూర్ణ చంద్ర శేఖర్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

తాహసిల్దార్,ఎస్ఐను కలిసిన బిజెపి నాయకులు

విశాలాంధ్ర-కోట: మండలంలోని బిజెపినాయకులు తహసిల్దార్ జయజయరావును,ఎస్ఐ పవన్ కుమార్ ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం మండలంలోని పలు సమస్యలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు,జిల్లా కోర్ కమిటీ సభ్యులు దువ్వూరు గిరిధర్ రెడ్డి,సీనియర్ నాయకులు పాదర్తి కోటారెడ్డి ఉన్నారు.

గ్రామాల్లో క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టిన రెవెన్యూ బృందం

బూదూరులో రెవెన్యూ అధికారులు

విశాలాంధ్ర-దొరవారిసత్రం: దొరవారిసత్రం మండల పరిధిలోని బూదూరు గ్రామంలో ఉన్న భూములను ఓ రియల్టర్ చేతివాటంతో రికార్డులను తారుమారు చేశారు అనే పలు కథనాలు విశాలాంధ్ర జాతీయ దినపత్రికలలో రావడంతో మంగళవారం రెవెన్యూ అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టారు. బుదూరు గ్రామంలో ఉన్న సర్వే నెంబరు 51-8,59-1,37-4,46-3,46-23, 46-23, 41-13,52-5,37-1, 50-1,31-24,53-12,పలు సర్వే నెంబర్లలోని సుమారు 20 ఎకరములకు పైగా భూములను వివరాలను తహశీల్దారు శైలకుమారి, డిప్యూటి తహశీల్దారు గోపిరెడ్డి బాధితులను, గ్రామస్థులను క్షేత్ర స్థాయిలో విచారణ చేప్పట్టారు.అసలు ఈ గ్రామంలో రికార్డులు ఎవరు తారుమారు చేశారు.వాస్తవానికి పోలం ఎవ్వరిది అనే కోణంలో విచారణ చేశారు.బుదూరు గ్రామంలో కొందరు ఒక్కరి పోల్లాలను మరోకరు తారుమారు చేయడంతో వారిపై అధికారులు మండిపడ్డారు.అనంతరం స్థానికులు పిర్యాధు మెరకు విచారణ చేశాము. ఉన్నత అధికారులు ఆదేశాలు మెరకు చర్యలు తీసుకుంటామన్నారు. వీరితోపాటు మండల సర్వేర్ తారక రామారావు, విఆర్వో మురళి,సచివాలయం సిబ్బంది ఉన్నారు.

పేదలు భూములను ఎవరైనా ఆక్రమిస్తే చర్యలు తప్పవు

పేదల భూములను ఎవరైనా ఆక్రమణలు చేసి రికార్డులు తారుమారు చేస్తే అలాంటి వారిపై చర్యలు తప్పవు అని తహశీల్దారు శైలకుమారి అన్నారు.అదే విధంగా రెవెన్యూ రికార్డుల లోటు పాటులను ఆమె క్షుణంగా పరిశీలిస్తున్నారు. బుదూరు గ్రామంలో చాలా సవరణలు చేయాలి ఉన్నత అధికారులు ఆదేశాలు మెరకు తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు

విశాలాంధ్ర- గూడూరు: పశువు ల్లో గాలి కుంటు నివారణకు టీకా ఒక్కటే మార్గం అని పశు వైద్యులు సుదర్శన్ రావు పేర్కొన్నారు .జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం లో భాగంగా గాలి కుంటు వ్యాధి నివారణ కు గూడూరు 1,2 వార్డులో , చెన్నూరు , కొండా గుంట, తిప్పవరప్పడు , తదితర గ్రామాల్లో సుమారు 296 పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 4 నెలలు దాటిన ప్రతి పశువు కు తప్పని సరిగా టీకా వేయించాలి అన్నారు. ముఖ్యంగా పశువులలో తీవ్రమైన జ్వరం, నీరసం, కొద్దిపాటి ఎండకే రొప్పడం, చూడి పశువులు ఈసుకుపోవడం, ఎద్దులలో పనిసామర్థం తగ్గిపోవడం వంటి లక్షణాలుంటాయన్నారు. గాలికుంటు వ్యాధితో పశు వులలో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోతుందన్నారు. పాలు తాగే దూడలలో మరణాలు సంభవించే అవకాశం ఉంటుందన్నారు. గాలికుంటు టీకాలు వేయడం వలన పశువులలో పాల ఉత్పత్తిని పెరుగుతుం దన్నారు. దూడలలో మరణాలు తగ్గించి ఆరోగ్యంగా ఎదగడానికి ఉపయోగపడుతుందన్నారు. పశువుల గుర్తింపుకు చెవిపోగు వేయడం వలన రైతులకు ప్రభుత్వ పథకాలతో లబ్ది చేకూరుతుందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని పాడి రైతులందరూ తప్పనిసరిగా తమ పశువులకు టీకాలు వేయించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు రెడ్డి, పశు సంవర్ధక సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

తడలో నగలు, నగదు చోరీ

విశాలాంధ్ర - తడ : మండల కేంద్రమైన తడ బీసీ కాలనీలో ఇంటికి తాళం వేసి మిద్దెపై నిద్రపోతున్న ఇంటిలో గుర్తుతెలియని దొంగలు చొరబడి బీరువా లో వున్న తొమ్మిదిన్నర సవర్ల బంగారం 65 వేల రూపాయల నగదు దోచుకెళ్లిన సంఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది తడ పోలీసుల సమాచారం మేరకు తడ గ్రామ పరిధి లోని బీసీ కాలనీలో నివాసం ఉంటున్న చెంచు కృష్ణ శ్రీ సిటీ లోని దైకిన్ పరిశ్రమలో ఉద్యోగం చేస్తున్నాడని సోమవారం రాత్రి ఇంటికి తాళాలు వేసి భార్యా పిల్లలు మిద్దెపై నిద్రపోతున్నారని గుర్తుతెలియని దొంగలు ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లోకి చొరబడి అల్మరాలో ఉన్న బీరువా తాళాలు తో బీరువా తెరిచి తొమ్మిదిన్నర శవర్ల బంగారము, 65వేల రూపాయాల నగదు దోచుకెళ్లారని మంగళవారం తెల్లవారుజామున ఇంటి తాళాలు పగలగొట్టి బీరువా తెరిచి బీరువాలో వున్న బంగారము,నగదు చోరీ జరిగినట్లు గుర్తించి తడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరసింహారావు పేర్కొన్నారు.

వసతి గృహాలను పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర-కోట:- కోట పట్టణ పరిధిలోని ఎస్సీ ఎస్టీ బీసీ గురుకులాలను మంగళవారం తహసిల్దార్ జయజయరావు, ఎంపీడీవో భవాని,ఆర్డబ్ల్యూఎస్ డీఈ నందకుమార్ పరిశీలించారు.ఈసందర్భంగా విద్యార్థులను వారికందుతున్న మెనూ,వసతులు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం రికార్డులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆయా గురుకులాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

డాక్టర్‌పై అత్యాచార నిందితులను శిక్షించాలి

విశాలాంధ్ర-గంగవరం : ప్రపంచ మానవ హక్కుల మండలి కార్యవర్గ సభ్యులు సోమవారం కలకత్తా ఆర్ జి కార్ ప్రభుత్వ వైద్యశాల నందు డాక్టర్ పై జరిగిన అత్యాచార మరియు హత్య ఘటనకు నిరసనగా గంగవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి గంగవరం పోలీస్ స్టేషన్ కూడలి వరకు,గంగవరం ఉన్నత పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో కలిసి ప్రపంచ మానవ హక్కుల మండలి కార్యవర్గ సభ్యులు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగినది. నిరసన కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు రూపా దేవి, దక్షిణ భారతదేశపు మీడియా కార్యదర్శి సుభాన్ మరియు జిల్లా అధ్యక్షులు అహ్మదుల్లా, రమేష్, రఘునాథ్, గోపి, ఆనంద్, గౌస్ బాషా, అష్రఫ్, సాజిదా, సుజాత, బద్రునిసా మొదలైన వారు పాల్గొన్నారు.

భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా బుధవారం నిర్వహించనున్న భారత్ బంద్ ను జయప్రదం చేయాలని జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు పులి శ్రీకాంత్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. భారత దేశ బహుజన ఐక్యవేదిక పిలుపుమేరకు భారత్ బంద్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ బంద్ లో మాలల, మేధావులు ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పులి శ్రీకాంత్ కోరారు.

శ్రీవారి దర్శనభాగ్యం కల్పించండి

విశాలాంధ్ర – తిరుపతి సిటీ: హైదరాబాద్‌కు చెందిన శ్రీఅష్టోత్తర శత (108) చుక్కల చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మంగళవారం టీటీడీ ఈఓ శ్యామలారావును కలిశారు. తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టబోయే యాత్ర కార్యక్రమం "దివ్యాంగజన్ దివ్య దర్శనం – నాడు నాడు నాడు వెంకన్న కడకు" గురించి వివరించారు. నవంబర్ 26 నుంచి 30, 2024 మధ్య జరిగే ఈ యాత్రలో పాల్గొనే 399 మంది నిరుపేదలు, దివ్యాంగులు శ్రీవారి దర్శనం కోసం వస్తున్నారని, వారికి వసతి, దర్శనం ఏర్పాట్లు కల్పించాలని కోరారు. ఈ మేరకు ఈఓ స్పందిస్తూ అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు తగిన సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఈఓ స్యామల రావు, సీఎం చంద్రబాబు నాయుడుకు ట్రస్ట్ సంస్థాపక అధ్యక్షుడు వేణు చుక్కల ధన్యవాదాలు తెలిపారు.

గ్రామసభల నిర్వహణపై సమీక్ష సమావేశం

విశాలాంధ్ర – తడ : ఉపాధి హామీ పనులలో సిసి రోడ్ల ఏర్పాటుకు ఈనెల 23వ తేదీన అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గ్రామసభలు నిర్వహించాలని ఇన్చార్జ్ ఎంపీడీవో విజయ్ కుమార్ పేర్కొన్నారు మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసిన నిధులతో అన్ని గ్రామ పంచాయతీలలో సిసి రోడ్ల ఏర్పాటు కొరకు 23వ తేదీన పంచాయతీ కార్యాలయాల్లో గ్రామసభలు నిర్వహించాలని ఈ గ్రామ సభలకు గ్రామ ప్రజలు ఉపాధి హామీ కూలీలు పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామ సభలో సీసీ రోడ్లు, రెగ్యులర్ పనులు నిర్వహణకు తీర్మానాలు ప్రవేశపెట్టి ఆమోదం పొందాలని పంచాయతీ కార్యదర్శులకు మరియు ఉపాధి హామీ సిబ్బందికి తెలియజేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

మలేరియా నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం అవసరం

విశాలాంధ్ర–గంగవరం:

ప్రపంచ దోమల దినోత్సవం పై మంగళవారం స్థానిక వైద్యాధికారులు శ్రీనివాసులు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈరోజు మండల ప్రధాన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేరియా దోమల ద్వారా వ్యాప్తి చెందుతుందని సర్ రోనాల్డ్ రాస్ 1897 సంవత్సరం ఆగస్టు 20న కనుగొన్నారని ఆయన కృషి ఫలితముగా మలేరియా వ్యాధిని నిర్మూలించేందుకు అవకాశము కలిగిందని ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ, వ్యాధి పట్ల ప్రజల భాగస్వామ్యం, తీసుకోవలసిన జాగ్రత్తలు ప్రజలను అప్రమత్తము చేయడం యొక్క ముఖ్య ఉద్దేశంతో ఈ దినాన్ని గుర్తు చేసుకోవడం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ లహరి వైద్య సిబ్బంది ఆశాలు పాల్గొన్నారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర – తడ : మండల పరిధిలోని తడ కండ్రిగ పంచాయతీ బోడి లింగాలపాడు సమీపంలో సైకిల్‌పై వెళ్తున్న వ్యక్తిని లారీ ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది తడ పోలీసుల సమాచారం మేరకు తడ కండ్రిక బోడిలింగాల పాడు గ్రామానికి చెందిన ఉద్దండి చంద్రయ్య(54) తడ బజారు కు వచ్చి పాల ప్యాకెట్ తీసుకుని తన సైకిల్‌పై జాతీరహదారిపై వెళ్తుండగా చెన్నై నుండి నెల్లూరు వైపు వస్తున్న ఈచర్ లారీ వేగంగా సైకిల్ పై వెళ్తున్న చంద్రయ్య ను ఢీ కొట్టడం తో తలకు తీవ్ర గాయాలు పాలై రోడ్డు పై పడి పోవడం తో స్థానికులు గుర్తించి సమీపంలోని ప్రైవేట్ హాస్పిటల్ కి తీసుకెళ్లి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం చెన్నై స్టాన్లీ ఆసుపత్రికి తరలించగా బుధవారం తెల్లవారుజామున మృతి చెందాడని ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

ఉపాధిహామీ పథకం పనులను పిడి తనిఖీ

విశాలాంధ్ర – సోమల: సోమల మండలం లో నిర్వహిస్తున్న ఉపాధిహామీ పనులు

మంగళవారం జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ రాజశేఖర్ సందర్శించి తనిఖీ లు నిర్వహించారు. ఈ తనిఖీ ల లో గొల్లపల్లి లో నిర్వహిస్తున్న ఫారం ఫండ్ ను పరిశీలించారు. అలాగే కందూరు పంచాయతీ లో నిర్వహిస్తున్న మినీ అమృత సరోవర్ ను పరిశీలించారు. ఉపాధి హామీ వేతన దారులతో వేతనాల ను ఎంత అందుతుందని వివరాలు ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ సిబ్బందికి ప్లాంటేషన్ ,ఉపాధి హామీ పనులు సుఅధికంగా పని దినాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఏ.పి.డి.శ్రీనివాసులు సోమల ఏ.పి.ఓ.దినకర్ జె.ఈ. రెడ్డెప్ప క్షేత్ర సహాయకులు ,సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాసాశ్రమాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

ఆశ్రమంలో కిచెన్, రక్షిత మంచినీటి తదితర సదుపాయాలు మెరుగుపడాలన్న కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: శ్రీ వ్యాసాశ్రమం, ఏర్పేడు నందు నాలుగవ తరగతి నుండి డిగ్రీ వరకు నిర్వహిస్తున్న రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలల భోజనశాలలను, కిచెన్ వాటి పరిసరాలను తిరుపతి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఆకస్మికంగా తనిఖీ చేసి సక్రమంగా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహారం నాణ్యతగా ఉండాలని పిల్లలకు రక్షిత మంచి నీరు అందించాలని పలు అంశాలపై సూచిస్తూ సదరు ఆశ్రమ నిర్వాహకులను హెచ్చరించారు. మంగళవారం సాయంత్రం ఏర్పేడు నందు నిర్వహిస్తున్న వ్యాసాశ్రమాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేయగా అందులో చదువుతున్న 400 మంది విద్యార్థినులకు మంచి విద్య అందిస్తున్నామని ఆశ్రమ నిర్వాహకులు తెలుపగా మంచి విద్య అందించడం కొనసాగించాలని తెలుపుతూ సదరు ఆశ్రమం నందు కిచెన్ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఫ్లోరింగ్ మెరుగు పరచాలని, పిల్లలకు రక్షిత మంచినీరు అందించేలా ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలని సూచించారు. మరుగుదొడ్లు రన్నింగ్ వాటర్ ఉండేలా పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, పిల్లలకు ఆరోగ్యం ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ఒక ఎ ఎన్ ఎం ఏర్పాటు చేసుకోవాలని మళ్లీ 45 రోజుల్లో తనిఖీ చేస్తానని మార్పు ఉండాలని కలెక్టర్ సదరు ఆశ్రమ నిర్వాహకులను హెచ్చరించారు. అలాగే తాసిల్దార్ రెగ్యులర్ గా తనిఖీ చేయాలనీ సూచించారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి: డాక్టర్ సురేఖ

విశాలాంధ్ర–వెదురుకుప్పం: పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే వ్యాధులకు దూరంగా ఉండవచ్చు అని పచ్చికాపల్లం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సురేఖ తెలియజేశారు. మంగళవారం పచ్చికాపలం జెడ్పి హైస్కూల్ విద్యార్థులతో ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సురేఖ మాట్లాడుతూ ఇంటి పరిసర ప్రాంతాల్లో మురికి నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. నీరు నిల్వ ఉంటే దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ ,బోదకాలు ,చికెన్ గున్యా, వంటి వ్యాధులు సంభవించే అవకాశం ఉందన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే ను నిర్వహించాలని కోరారు. వాతావరణం లో మార్పు వచ్చిందని ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాత్రిపూట దోమల నివారణ కోసం వేపాకు పొగ వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు ఈశ్వరమ్మ, మోహన్ మురళి, ల్యాబ్ టెక్నీషియన్ దేవిడ్,ఏఎన్ఎం. సుధా, ఉపాధ్యాయులు ఆశా కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

నిందితులను ప్రజా కోర్టులో ఉరి తీయాలి

విశాలాంధ్ర–పుంగనూరు :నగరంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళ వారం పుంగనూరు పట్టణంలోర్యాలీ అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారుఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలి.పున:ర్జన్మను ఇస్తున్న డాక్టర్లను కాపాడుకోవాలి. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి.వైద్య విద్యార్థిని కుటుంబాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని ఇండియన్ డెంటల్ అసోసియేషన్ సభ్యురాలు డాక్టర్ వి మానస, ఏ ఎస్ ఎఫ్ జిల్లా కో కన్వీనర్ మున్నా మాట్లాడుతూ రోజురోజుకి మహిళలపై కామాంధుల అరాచకాలు పెరిగిపోతున్నాయన్నారు. విద్యార్థులపై మహిళలపై అత్యాచారానికి పాల్పడిన ఎంత పెద్ద అండదండలు ఉన్న వారి పైన చర్యలు తీసుకోవాలన్నారు. హత్యాచారం చేసిన నిందితులకు వేరే వారు ఎవరు పైన అమ్మాయిలపైన మహిళలపైన అత్యాచారం చేస్తే ఈ విధంగా శిక్షలు ఉంటాయా అని తెలిసే విధంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనలు పున:రావృతం కాకుండా చూడవలసిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పై ఉందని అన్నారు.అలాగే వైద్య విద్యార్థిని కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు పట్టణ కార్యదర్శి మోహన్, నాయకులు ఆసిఫ్ అలీ, సుమంత్, ఎం సి వి కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులతో కలిసి ఎం సి వి కాలేజ్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది.

పాత్రధారులు కాదు సూత్రదారులను జైలుకు పంపాలి

విశాలాంధ్ర – చంద్రగిరి: వైకాపా పాలనలో వారు చేసిన అవినీతి అక్రమాలను కప్పిపుచ్చుకోవటానికి ఆ పార్టీ కోవర్టుల ద్వారా వివిధ శాఖల్లోని ఫైళ్లను దగ్ధం చేపిస్తున్న పాత్రధారులు కాకుండా సూత్రదారులను గుర్తించి జైలుకు పంపాలని తెలుగుదేశం పార్టీ రైతు రాష్ట్ర కార్యదర్శి, జిల్లా గ్రంథాలయ శాఖ మాజీ అధ్యక్షులు ఈశ్వరవాక శివకోటీశ్వర్ రెడ్డి ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. పోలవరం ఫైళ్ల దగ్ధం ఘటన, మదనపల్లి, చివరికి తిరుమల తిరుపతి దేవస్థానం కు చెందిన ఫైల్స్ ను కూడా దగ్ధం చేపించటం తో వారు కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి చట్టానికి దొరకకుండా తప్పించుకోవాలన్న ఉద్దేశంతో ఇలాంటి దుశ్చర్యకు పాల్పడుతున్నట్లు ఆయన దుయ్యబట్టారు. తిరిగి తామే అధికారంలోకి వస్తామన్న ధీమాతో తాము ఏమి చేసినా మాకు ఎదురు ఎవరులేరే అన్న దురుద్దేశంతోనే భారీ స్థాయిలో అక్రమాలకు పాల్పడినట్లు తీరా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎక్కడ పాత్రధారులు బయటపడతారో అని భయపడి జైలు పాలు కావలసి వస్తుందన్న కారణంతో వివిధ శాఖలోని వివిధ ప్రాంతాలలో ఫైలను దగ్ధం చేయటం రాక్షస క్రీడగా అభివర్ణించారు. వైకాపా ప్రభుత్వ హయాంలో పాల్పడిన అక్రమాలు దేశంలో ఏ రాష్ట్రంలో కూడా జరగలేదని అహంకారపూరితంగా వ్యవహరిస్తూ ప్రజాధనాన్ని పిచ్చలవిడిగా దుర్వినియోగం చేస్తూ కోట్లాది రూపాయలు దోచుకోవటం జరిగిందన్నారు. ఇలాంటి రాక్షసులకు శిక్ష పడని పక్షంలో వారి ధోరణిలో మార్పు రాక రాష్ట్రాన్ని అధోగతి పాలు చేయడానికి కంకణం కట్టుకుంటారని ఎన్ని అవాంతరాలు ఎదురైనా పాత్రధారులను గుర్తించి వారికి శిక్ష పడేలా చేయాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వం ఎంతైనా ఉందన్నారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన ఫైళ్ల దగ్ధం ధవళేశ్వరంలో ఉన్న పోలవరం ప్రాజెక్టు పరిపాలనా భవనం వద్ద కొన్ని ఫైళ్లు తగలబడిన స్థితిలో కనిపించాయని ప్రభుత్వం దీనిపై తీవ్రస్థాయిలో దృష్టి సారించడం హర్షించదగ్గ విషయం అన్నారు. రాష్ట్ర ఖజానాకు భారీ స్థాయిలో నష్టపరిచే విధంగా వనరులు, భూమి, నగదు దారి మళ్లింపులతో అక్రమాలు కు పాల్పడుతూ స్వార్థవిహారం చేశారని విమర్శించారు. వైకాపా నాయకులకు ప్రజాస్వామ్యం పైన, ప్రజలపై గాని రాజ్యాంగం పట్ల కూడా గౌరవం లేదని తీరా దేవునిపై కూడా నమ్మకం లేక ఇలా ప్రవర్తించడం దుర్మార్గమైన చర్యంటూ విమర్శించారు. ఇలాంటి నాయకులు రాజకీయాలకు అనర్హులని విమర్శించారు. తప్పు చేసిన వారు శిక్ష నుండి తప్పించుకోలేరని ఈరోజు కాకపోయినా రేపైనా వారికి శిక్షపడేలా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కలకత్తాలో వైద్యురాలి హత్య తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని దోషులను కఠినంగా శిక్షించాలని ఇలాంటి నేరాలు తిరిగి జరగకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. చంద్రగిరి మాజీ శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా దొంగే దొంగ అన్ని చందాన తమ పార్టీ శాసనసభ్యులు నాని, నాయకులు, కార్యకర్తలపై తమ పత్రికలో బురదజల్లే ప్రకటనలిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఇది సమంజసం కాదన్నారు. చెవిరెడ్డి దోపిడీని మహా న్యూస్ బట్ట బయలు చేయడంతో జీర్ణించుకోలేని చెవిరెడ్డి తెదేపా నాయకులపై బురదజల్లే కార్యక్రమాలు చేస్తూ తమ పత్రికలో ప్రకటనలు ఇస్తూ ప్రజలను నమ్మబలికే ప్రయత్నాలు చేస్తున్నారని, తమ నాయకుడు పులివర్తి నాని గెలిచిన రెండు నెలలలోనే నియోజకవర్గంలో కార్యరూపం దాల్చిన అభివృద్ధి పనులను చూస్తున్న ప్రజలు చెవిరెడ్డి మాటలు నమ్మే పరిస్థితుల్లో లేరని ఈ విషయాన్ని చెవిరెడ్డి గ్రహించి ఇలాంటి నీతిమాలిన పనులు మానుకోవాలని ఈశ్వరవాక హితువు పలికారు.

కలెక్టర్‌కు మొక్కలను అందించి
సన్మానించిన రైతు నాగేశ్వర్‌రాజు

విశాలాంధ్ర - కార్వేటినగరం : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌ను మంగళవారం జిల్లా రైతు సంఘం అధ్యక్షులు ఎన్.నాగేశ్వర రాజు మొక్కలను కలెక్టర్‌కు అందించి సాల్వ్ కప్పి సత్కరించారు. నాగేశ్వర రాజు శుభాకాంక్షలు తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులు, రైతులు చంద్ర మోహన్ రెడ్డి, రాము, పురుషోత్తంరెడ్డి ఉన్నారు.

పరిశ్రమలు 4-పీ నమూనాతో ముందుకెళ్లాలి : కలెక్టర్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సామాజిక సేవా అభివృద్ధి కార్యాక్రమాల్లో భాగంగా పరిశ్రమలు 4-పీ నమూనాతో ముందుకెళ్లాలని తిరుపతి కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సూచించారు. శ్రీకాళహస్తి మండలంలోని ఎలక్ట్రో స్టీల్ కాస్టింగ్ లిమిటెడ్ పరిశ్రమలో మంగళవారం నిర్వహించిన వాలిడిక్టోరియస్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ఆర్ నిధులతో చేపట్టిన ఉచిత టైలరింగ్, ఫ్యాషన్ డిసైనింగ్, కంప్యూటర్ లిటరసీ విభాగాల్లో శిక్షణ పూర్తి చేసుకుని విజేతలైన మహిళలు, విద్యార్థులకు కలెక్టర్ బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పరిశ్రమలు సమీప ప్రాంతాల్లోని యువతలో స్కిల్ డెవలప్మెంట్ పెంచే ఇంటింటి సర్వే కార్యక్రమం చేపట్టాలని సూచించారు. పబ్లిక్, ప్రైవేట్ ప్రజల భాగస్వామ్యంతో సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నూతన పాలసీ స్పీడ్ డూయింగ్ బిజినెస్ ప్రశంసనీయమన్నారు. పరిశ్రమల పరిసర ప్రాంతాల్లోని పల్లెలు అభివృద్ధి చెందితేనే ఆ పరిశ్రమలు అసలైన అభివృద్ధి సాధించినట్లని తెలిపారు. ప్రభుత్వ ఒడంబడిక ప్రకారం పరిశ్రమలన్నీ సీఎస్ఆర్ నిధులతో ఖచ్చితంగా అభివృద్ధి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. గ్రామాల్లోని డ్రాప్ అవుట్ విద్యార్థులను గుర్తించి వారికి వృత్తి శిక్షణ నైపుణ్యతనిచ్చి ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. తద్వారా జీవనోపాధి అవకాశాలు పెంపొందిస్తూ గ్రామాలు ప్రాంతాల అభివృద్ధికి కృషి జరగుతుందని చెప్పారు. విదేశాల్లోనూ ప్రస్తుతం పదో తరగతి పైన చదివిన విద్యార్థుల్లో సామర్థ్యాలను గుర్తించి తగిన విధంగా నైపుణ్య అభివృద్ధి శిక్షణ ఇస్తున్నారని... ఆ దిశగా మనం కూడా నడవాల్సిన అవసరాన్ని కలెక్టర్ గుర్తు చేశారు. గోశాలకు, సోషల్ ఫారెస్ట్ అభివృద్ధి కోసం అవసరమైన బంజరు భూములను పరిశ్రమకు రెవెన్యూ అధికారులు అందజేయాలని ఆర్డిఓ రవి శంకర్ రెడ్డిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు దొరై రాజ్, పీఆర్వో అభిషేకం తదితరులు పాల్గొన్నారు.

హెూంగార్డుల సంక్షేమానికి పెద్దపీట: ఎస్పీ

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: జిల్లాలో హెూంగార్డుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళశారం 7 మంది హెూంగార్డులకు వైద్య ఖర్చుల నిమిత్తం ఒక్కొక్కరికి రూ.4,999 చొప్పున రూ.34,993 అందజేశారు. జిల్లా వ్యాప్తంగా 7 మంది హెూంగార్డులు ఇటీవల అనారోగ్య కారణాలతో వైద్య ఖర్చుల నిమిత్తం దరఖాస్తులు పెట్టుకు న్నారు. వాటిని పరిశీలించి ఒక్కొక్కరికి రూ.4,999 చొప్పున జిల్లా హెూంగార్డు వెల్ఫేర్ ఫండ్ నుంచి మంజూరు చేసి రూ.34,993 విలువ చేసే చెక్కులను మంగళవారం అందజేశారు. ఈ సంద ర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. అనునిత్యం కింది స్థాయిలో విధులు నిర్వర్తించే హెూంగార్డుల సంక్షేమం కోసం తన వంతు కృషి చేయుటకు ముందు ఉంటానని హెూంగార్డులకు భరోసానిచ్చారు. వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన చెక్కులను అందుకున్న హెూంగా ర్డులు స్పందిస్తూ తమ సంక్షేమం కోసం నిరంతరం పరితపించే జిల్లా ఎస్పీకి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో మరింత సమర్థవంతంగా తమ విధులు నిర్వర్తిస్తూ జిల్లా పోలీస్ శాఖ ఉన్నతికి పాటుపడతామన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు, హెూంగార్డ్స్ డీఎస్పీ చిరంజీవి, హెూంగార్డ్స్ ఆర్ఐ పోతల రాజు, హెడ్‌కానిస్టేబుల్‌ప్రేమానంద, హెూం గార్డులుపాల్గొన్నారు.

దక్షిణ భారత బాడీ బిల్డింగ్ పోటీలలో
ప్రథమ స్థానంలో విద్యార్థి సునీల్

విశాలాంధ్ర- సత్యవేడు: దక్షిణ భారత బాడీ బిల్డిం గ్ పోటీ లలో సత్యవే డు మం డలం కొల్లడం గ్రామానికి చెందిన ఎంపి టిసి సెల్వి రమణ కుమారుడు సునీల్ ప్రథమ స్థానంలో నిలిచారు. తమిళనాడు కవర్పేట ఎంజె కళ్యాణ మండ పంలో ఆగస్టు 18వ తేదీన జరిగిన దక్షిణ భారత బాడీ బిల్డింగ్ పోటీలలో చెన్నై, కేరళ, ఆంధ్రప్రదేశ్,కర్ణాటక, పాండిచ్చేరి తదితర రాష్ట్రాల నుంచి 40 మంది బాడీ బిల్డ ర్స్ పాల్గొన్న ట్లు నిర్వాహ కులు చెప్పారు. భారత్ క్లాస్కె సౌత్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన బాడీ బిల్డింగ్ పోటీలు ఆద్యాంతం ఉత్కంఠ భరితంగా కొనసా గింది. ఈ నేపథ్యం లో తమిళనాడు ఇంజ నీరింగ్ కళాశాలలో బీటెక్ చదువు తున్న సునీల్ బాడీ బిల్డింగ్ పోటీలలో పాల్గొని ప్రథమ స్థానంలో విజేతగా నిలిచారు. ఈ క్రమంలో విజేత సునీల్‌కు దక్షిణ భారత బాడీ బిల్డింగ్ అసోసియేషన్ నిర్వాహకులు బహు మతిని, సర్టిఫికెట్ను అందించారు. సత్యవేడు నియోజి మ్ము,కవి మాస్టర్ సమక్షంలో విద్యార్థి సునీల్ శిక్షణ తీసుకున్నారు. దీంతో కొల్లడం గ్రామంలో విజయోత్సవ సంబరాలుజరుపుకున్నారు. బాడీ బిల్డింగ్ పోటీలలో ప్రథమ స్థానంలో విజేత నిలిచిన కొల్లడం ఎంపిటిసి సెల్వి రమణ కుమారుడు సునీల్‌ను ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆది మూలం,టిడిపి మండల అధ్య క్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పరమశివం తదిత రులు అభినందించి ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలన్నారు.

శ్రీసిటీలో వినూత్న 'స్కోర్' పోర్టల్ ప్రారంభం

విశాలాంధ్ర - సత్యవేడు: సుస్థిర అభివృద్ధి చర్యల్లో భాగంగా శ్రీసిటీ మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుడుతూ స్కోర్ (స్కోర్- శ్రీసిటీ ఆన్‌లైన్ రిసోర్స్ ఎక్స్ఛేంజ్) వెబ్ పోర్టల్‌ను ప్రారంభించింది. దీని ద్వారా పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థలో పరస్పర సహకార ఆర్థిక విధానాలను ముందుకు తీసుకెళ్లడం లక్ష్యంగా పెట్టుకుంది. మంగళవారం నిర్వహించిన వర్చువల్ లాంచ్ కార్యక్రమంలో వివిధ పరిశ్రమల పర్యావరణ నిర్వాహకులు,సీనియర్ సప్లై చైన్ ఎగ్జిక్యూటివ్‌లు హాజరయ్యారు. అమెరికాలోని మిచిగాన్ యూనివర్సిటీకి చెందిన సస్టైనబిలిటీ నిపుణులు డాక్టర్ సుధాకర్ జి.రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కాగా,శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. శ్రీసిటీ జనరల్ మేనేజర్ (పర్యావరణం) డా. వి.వెంకటేశ్వరన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ 'స్కోర్' అనేది వనరుల భాగస్వామ్యం కోసం ఆన్‌లైన్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేస్తుందని, సమాచార మార్పిడికి మరియు పర్యావరణం, ఆర్థిక ప్రభావిత విషయ విశ్లేషణకు సహకారం అందిస్తుందని వివరించారు. మిచిగాన్ విశ్వవిద్యాల యంలో క్యాంపస్ వ్యర్థాలను తగ్గించడం, ఇతర అక్కడ అమలు చేస్తున్న సుస్థిర కార్యక్రమాలు, కార్యాచరణ పథకాలపై డాక్టర్ సుధాకర్ రెడ్డి క్లుప్తంగా ప్రసంగిం చారు. అత్యంత ఉపయోగకరమైన పోర్టల్‌ను ప్రారంభిం చడంలో శ్రీసిటీ చొరవను ఆయన అభినందించారు. శ్రీసిటీ వ్యవస్థాపక మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో పోర్టల్ యొక్క ప్రాముఖ్య తను ప్రస్తావించారు. స్కోర్ పోర్టల్ ద్వారా ఉదహరిం చబడిన శ్రీసిటీ జీరో-వేస్ట్ కార్యక్రమాలు, సుస్థిర చర్యల పట్ల తమ నిబద్ధతను తెలియచేయడంతో పాటు ఇతర పారిశ్రామికవాడలకు ఒక మోడల్ గా నిలుస్తాయన్నారు. శ్రీసిటీ జీరో-వేస్ట్ ప్రణాళికలో కీలకమైన వ్యర్థాలు, ఉపయోగించని అదనపు పదార్థాల జాబితా తయారీ, మార్పిడికి సమాచార నెట్‌వర్క్‌గా స్కోర్ పోర్టల్ పనిచేస్తుంది. దీని ద్వారా అనేక కంపెనీలు ఎదుర్కొంటున్న మిగులు పదార్థాల సేకరణ సవాలును పరిష్కరించడంతో పాటు, పరిశ్రమల్లో రెడ్యూస్, రీయూస్, రీసైకిల్ (ఆర్ 3) సంస్కృతిని ప్రోత్సహించడాన్ని సులభతరం చేస్తుంది.

జగనన్న లే అవుట్లకు...
మౌలిక వసతులు కల్పిస్తాం

- ఇంటి నిర్మాణం పెండింగ్లో ఉన్నవారికి రుణసౌకర్యం
- ఉచితంగా ఇసుక మంజూరు చేస్తాం : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - కార్వేటినగరం: జగనన్న లేవుట్లకు మౌళిక వసతులు కల్పించడానికి ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలోని పద్మసంస్సు జగనన్న కాలనీ, పచ్చికాపల్ల రోడ్డులోను జగనన్న కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ జగనన్న కాలనీలో అధ్వానంగా రోడ్లను సీసీ రోడ్లుగా తీర్చిదిద్ది, డ్రైనేజీలు నిర్మాణాలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారును ఆదేశించారు. అదే విధంగా ఇంటి నిర్మాణం చేపట్టుకోలేని నిరు పేదలకు డీఆర్డీఏ ద్వారా రూ.50 వేలు రుణసౌకర్యం కల్పించి ఇంటి నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. అలాగే జగనన్న కాలనీలో అసంపూర్తిగా ఆగిన ఇంటి నిర్మాణాలను ఉచితంగా ఇసుక మంజూరు చేయడం జరుగుతుం దన్నారు. ప్రతి గృహానికి విద్యుత్ సౌకర్యం కల్పించి కాలనీలలో వెలుగులు నింపాలని ఆదేశించారు. అనంతరం మండల పరిధిలోని ఆర్కేవీబీపేట గ్రామంలోని సచివాలయాన్ని సందర్శించారు. అలాగే సచివాలయ సిబ్బంది తో ఆన్లైన్ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ అధికారులు ప్రజలకు అందుబాటులో మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు.-డ్రిపును రైతులు సద్వినియోగం చేసుకోండి రైతులకు ప్రభుత్వం రాయితీపై అందించే డ్రిప్పు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుని తక్కువ నీటితో ఎక్కువ పంటలు పండించేలా చూడాలన్నారు ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన డ్రోన్లను వినియోగించుకుని చేసుకోవాలన్నారు. అలాగే మందులు పిచికారీ రైతులు ప్రతి ఒక్కరూ యాంత్రిక పద్దతి ద్వారా వ్యవసాయం చేసుకునేలా అవగాహన కల్పించారు.. అనంతరం డిప్పు కావాల్సిన రైతులు తమ పేరును నమోదు చేసుకోవాలని సూచించారు. అదే విధంగా జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నాగేశ్వరరాజు ఇంటి దగ్గర శ్రీగంధ చేటును కలెక్టర్ చేతులమీదుగా నాటారు.రైతు సంఘం అధ్యక్షులు నాగేశ్వరరాజు పాలు రైతు సమస్యలపై కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం కలెక్టర్ స్పందిస్తు సమస్యలను వెంటనే పరిషరిస్తాం అని తెలిపారు.అనంతరం ఎంఎం విలాసం వడ్డీఇండ్లు బిసి కాలనీ దాదాపుగా 90 సంవత్సరాలనుండి నివాసం ఉంటున్నాం అన్ని మాకు ఇంటి పాతాలు ఇవ్వలని దేవా, గ్రామస్తులు ఆధ్వర్యంలో కలెక్టర్ ని వినతిపత్రం అందించిరు. స్పందించిన కలెక్టర్ తహసీల్దార్ భగవతి ని ఆదేశించి వాటి పూర్తి వివరాలను అందించాలని ఆదేశించారు. ఈ జిల్లా ఎపిఎంఐటి పిడి బాలసుబ్రమణ్యం, తురుపతి రాస్వికాస్ కేంద్రం శాస్త్రివేత్త రాం కుమార్ కేంద్రం క్రమంలో సర్పంచ్ ధనంజయవర్మ, టిడిపి నాయకులు చంద్రమౌళి రెడ్డి, రాము, రవిరాజు, భద్రరాజు, దేవా, పురుషోత్తం రెడ్డి,ఎంపీడీవో లక్ష్మీపతి, తహసీల్దార్ భగవతి, ఎంఈవోలు విజయకుమార్, మనోజ్కుమార్, ఈవో పీఎస్ మణి, మండల సర్వేయర్ సురేష్బాబు, సచివాలయ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.